


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 08-09-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 308 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## తిరుమల శ్రీవారి సర్వదర్శనాలు పునఃప్రారంభం



తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి సర్వదర్శ నాలు పునఃప్రా రంభం కానున్నాయి. నేడు ఉదయం 6 గంటల నుంచి సర్వదర్శనం టోకెన్లు జారీ చేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ప్రకటించింది. రోజుకు 2వేల సర్వదర్శనం టోకెన్లను మాత్రమే జారీ చేయనున్నట్లు తెలిపింది. తిరుపతి భూదేవి కాంప్లెక్స్‌లోని కౌంటర్లలో టోకెన్లు జారీ చేయనున్నట్లు పేర్కొంది. ముందుగా చిత్తూరు జిల్లా భక్తులకు దర్శనానికి అవకాశం కల్పించన్నట్లు తితిదే స్పష్టం చేసింది. కరోనా రెండో దశ ప్రారంభమైనప్పటి నుంచి తిరుమలలో సర్వదర్శన టోకెన్లను తితిదే నిలిపివేసింది. కేవలం ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300) ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న భక్తులు, సిఫార్సు లేఖల ద్వారా వచ్చే భక్తులను పరిమిత సంఖ్యలో ఇప్పటివరకు స్వామివారి దర్శనానికి అనుమతించారు. ఈ విషయంలో పలు విమర్శలు వెల్లువెత్తడంతో కరోనా నిబంధనలు అనుసరిస్తూ చిత్తూరు జిల్లా భక్తులు మాత్రమే సర్వదర్శనం చేసుకునేందుకు వీలుగా తితిదే నిర్ణయం తీసుకుంది. గతంలో నిత్యం 8వేల సర్వదర్శన టోకెన్లను తితిదే జారీ చేసేది.


## నేడు ఏపీ ఎంసెట్ (ఈఏపీసెట్) ఫలితాలు విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఎంసెట్ (ఈఏపీసెట్) ఫలితాలను సెప్టెంబర్ 8న విడుదల చేయనున్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బుధవారం ఉదయం 10.30 గంటలకు ఎంసెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. education.sakshi.com ఫలితాలను చూడవచ్చు. ఇంజినీరింగ్ తదితర కోర్సులకు ఇంతకు ముందు ఏపీ ఎంసెట్ నిర్వహించేవారు. మెడికల్ కోర్సుల ప్రవేశాలకు జాతీయ స్థాయిలో 'నీట్' నిర్వహిస్తుండటంతో మెడికల్ విభాగాన్ని ఎంసెట్ నుంచి మినహాయించారు. మెడికల్‌ను తొలగించినందున ఏపీ ఎంసెట్ ను ఏపీ ఈఏపీసెట్(ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)-2021 పేరుతో నిర్వహించారు.

ఇంజనీరింగ్ స్ట్రీమ్‌కు సంబంధించి ఆగస్టు 20, 23, 24, 25వ తేదీల్లో రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. వీటి ఫలితాలను నేడు ప్రకటించనున్నారు.

# నూతన విద్యా విధానం అమలుపై సిద్ధం కావాలి

- పాఠ్య పుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడం
- నాడు-నేడు, ఫౌండేషన్ స్కూళ్లపై సీఎం సమీక్ష




అమరావతి : నూతన విద్యా విధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని, ఆ దిశగా అడుగులు ముందుకేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. నాడు-నేడు, ఫౌండేషన్ స్కూళ్లపై మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష జరిపారు. రెండో దశ నాడు-నేడు పనుల ప్రగతిపై సమీక్షించారు. పాఠ్య పుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు, కనీసం మూడో తరగతి నుంచి సబ్జెక్టుల వారీగా టీచర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలు అందించారు. ముందుగా వేయి స్కూళ్లను అఫిలియేషన్ చేస్తున్నామని అధికారులు తెలిపారు. అన్ని రకాల స్కూళు సీబీఎస్ఈ అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఐసీఎస్ఈ అఫిలియేషన్‌మీద కూడా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ నాడు - నేడు కింద రెండో విడతలో 12,663 స్కూళ్ల రూ. 4535.74 కోట్ల ఖర్చుకు ప్రణాళికలు 18,498 అదనపు తరగతి గదులు మూడో విడతలో నాడు-నేడు కింద 24,900 స్కూళ్ల దీనికోసం రూ.7821 కోట్ల ఖర్చు అంచనా రెండో దఫా నాడు- నేడుకు సంబంధించి టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం ఆదేశం నాడు - నేడు పనులకు సంబంధించి సచివాలయంలో ఇంజినీర్లకు శిక్షణ సుమారు 12వేల మందికి శిక్షణ అందించనున్న అధికారులు అనంతరం పేరెంట్స్ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపిన అధికారులు స్కూళ్ల నిర్వహణ, టాయిలెట్ల నిర్వహణలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్న నాడు నేడు కార్యక్రమం ద్వారా ఇంత డబ్బు ఖర్చుపెట్టిన తర్వాత కచ్చితంగా స్కూళ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎం లేకపోతే మళ్లీ పూర్వపు స్థితికి వెళ్లిపోతాయన్న స్కూళ్లలో ఎలాంటి మరమ్మతులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే చేయించడానికి కంటిజెన్సీ ఫండ్ ఒకటి ప్రతి స్కూల్లో ఉంచాలన్న దీనిపై ఎస్ఓపీలను తయారు చేయాలన్న అప్పుడే స్కూళ్లు నిత్యనూతనంగా ఉంటాయన్న సీఎం

**జగనన్న విద్యాకానుకపై సీఎం జగన్ సమీక్ష**

ఈ ఏడాది విద్యాకానుక కింద నూటికి నూరుశాతం పంపిణీ పూర్తయిందని తెలిపిన అధికారులు కోవిడ్ పరిస్థితులు తగ్గుముఖం పడుతున్నందున వచ్చే ఏడాది పిల్లలు స్కూల్‌కు వెళ్లేనాటికే విద్యాకానుక అందించాలన్న

తరువాయి 2లో..

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ల నాని




విశాఖపట్నం : సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి నియంత్రణకు అధికార యంత్రాంగం కృషి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు. మంగళవారం వి.ఎం.ఆర్.డి.ఎ., చిల్డ్రన్ ఎరినాలో రాష్ట్రవ్యవసాయ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి కురసాల కన్నబాబు, రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వ్యాధుల నియంత్రణపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహిం చారు.



ఈ సందర్భంగా ఆరోగ్య శాఖా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలడం చూస్తున్నామని ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముందస్తు చర్యలను చేపట్టాల్సిందిగా ఇక్కడి పరిస్థితులను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని మమ్ములను ఆదేశించి పంపార న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపధ్యంలో సీజనల్ వ్యాధులు సోకకుండా నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలను చేపట్టడం జరిగిందన్నారు. విశాఖ జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా కేసులు ఎక్కువగా నమోదవుతు న్నాయని గ్రామీణ, ఏజెన్సీ ప్రాంత మండలాలలో మలేరియా, మున్సిపల్ కార్పోరేషన్, పట్టణ మురికి వాడలు , నీటి నిల్వల అధికంగా ఉండే ప్రాంతంలో డెంగ్యూ కేసులు నమోదవు తున్నాయని ఈ వ్యాధులను ఎదుర్కొనేందుకు వైద్య, పంచాయితీ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 1,178 కేసులు.. 10 మరణాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 54,970 పరీక్షలు నిర్వహించగా.. 1,178 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 20,23,242 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 10 మంది బాధితులు ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 13,935కి చేరింది. 24 గంటల వ్యవధిలో 1,266 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 19,94,855కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది.

ప్రస్తుతం రాష్ట్రంలో 14,452 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,70,37,651 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.




# మహిళల భద్రత కోసం 'దిశ' చట్టం

### హెూం శాఖ మంత్రి మేకతోటి సుచరిత

గుంటూరు: మహిళల భద్రత కోసం 'దిశ' చట్టం తీసుకొచ్చినట్లు హెూం శాఖ మంత్రి మేకతోటి సుచరిత తెలిపారు. శాసనసభ, మండలిలో దిశ చట్టాన్ని ఆమోదించి కేంద్రానికి పంపాం.. కేంద్రం ఆమోదించగానే వెంటనే అమలు చేస్తామని పేర్కొన్నారు. దిశ యాప్‌తో ఇప్పటికే చాలామంది మహిళలను రక్షించినట్లు చెప్పారు. దిశ చట్టాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదనే విషయం చంద్రబాబు నాయుడు, లోకేశ్ తెలుసని తెలిపారు. దిశ చట్టాన్ని అమలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. దిశ చట్టం కింద కొన్ని ప్రత్యేకమైన నేరాలు వస్తాయని ముందుగా లోకేష్ తెలుసుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశం హయాంలో మహిళల రక్షణ ఏ విధంగా ఉందో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు.



## విద్యాదీవెన, ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్లపై అప్పీల్‌కు వెళ్తాం..

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి: విద్యాదీవెన, ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్లపై అప్పీల్‌కు వెళ్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తే జవాబుదారీతనం ఉంటుందన్నారు. యాజమాన్యానికి ఇస్తే పిల్లల చదువుల బాధ్యత ఎవరు తీసుకుంటారని మంత్రి ప్రశ్నించారు. 40 శాతం మంది యాజమాన్యాలకు చెల్లించట్లేదనే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు.

"కొన్ని కళాశాలల్లో పీఆర్వో వ్యవస్థ విద్యాదీవెన కోసమే అడ్మిషన్లు చేస్తున్నాయి. 75 శాతం అటెండెన్స్ లేకపోతే రెండో విడత రాదు. గతంలో ఇంటర్ అడ్మిషన్లలో రిజర్వేషన్లు పాటించలేదు. పూర్తి పారదర్శకత కోసమే ఆన్‌లైన్ విధానం. డిగ్రీ అడ్మిషన్లలో ఆన్‌లైన్ విధానం విజయవంతమైందని" మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

# దోమలు విజృంభించకుండా అన్ని చర్యలు చేపట్టండి

**- జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు**



విశాఖపట్నం : దోమలు విజృంభించకుండా అన్ని చర్యలు చేపట్టాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు శానిటరీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆరవ జోన్ 68 వార్డు గుడివాడ అప్పన్న కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. కాలనీలో డెంగ్యూ కేసు వచ్చిన ఇంటిని సందర్శించి, వారి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆ ఇంటి పరిసరాలు 200 మీటర్ల వరకు ఫాగింగు, స్ప్రేయింగు దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, ఇంటి పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని, ఫ్రిజ్ వెనుక ఉన్న ట్రేలో, పూలకుండీలులో, కొబ్బరి బొండాలలో, ఖాళీ సీసాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని స్థానిక ప్రజలకు సూచించారు. గెడ్డలు, కాలువలలో వ్యర్థాలను తొలగించి వర్షపు నీరు సాఫీగా పోయే విధంగా చూడాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో శానిటరీ ఇన్స్పెక్టర్, మలేరియా సిబ్బంది, వార్డు శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కళలకు పుట్టినిల్లు ఉత్తరాంధ్ర

**- కళాకారుల సేవలు మరువలేనివి - కరోనా కారణంగా కళాకారుల జీవనం అగమ్యగోచరం**
**- పేద కళాకారులను ఆదుకోవడం అందరి బాధ్యత**
**- కళాకారుల సమస్యలను ఎంపీ విజయసాయి రెడ్డి తో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తా**
**- అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ కళాకారులకు నిత్యావసరాల పంపిణీ చేసిన వైకాపా మహిళ నేత పేడాడ రమణి కుమారి**




విశాఖపట్నం : కళలకు పుట్టినిల్లు గా పేరుగాంచిన ఉత్తరాంధ్ర జిల్లాలలో ఎంతో మంది కళాకారులు కళామతల్లి సేవకు అంకిత మయ్యారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి పేర్కొన్నారు.

కోవిడ్ -19 నేపథ్యంలో కళా రంగం విచ్ఛిన్నమైందని ఈ కారణంగా పేద కళాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి మంగళవారం అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ లో ఉన్న పేద కళాకారులకు స్థానిక ఇసుక తోటలో ఉన్న సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి చేతులమీదుగా నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ కళామతల్లికి కళాకారులు చేసిన సేవ మరువలేనిదని, కోవిడ్- 19 నేపథ్యంలో ఎంతో మంది కళాకారులు జీవనభృతి లేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి అక్షయపాత్ర ఫౌండేషన్ వారు నిత్యావసరాల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. స్థానిక పేద కళాకారుల సమస్యలను గుర్తించి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి, ఎంపీ విజయసాయిరెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె.జనార్ధన్, జాయింట్ సెక్రెటరీ శివ జ్యోతి, సెక్రటరీ నాగరాజు, కోశాధికారి నెహ్రూ, జాయింట్ సెక్రెటరీ డేవిడ్ రాజు, హేమ, సమీర్, బాలు, సతీష్, రేవతి మరియు అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొని నిత్యావసరాలు అందుకున్నారు.




# కులం పేరుతో దూషించారని ఫిర్యాదు

అచ్యుతాపురం : కులం పేరుతో దూషించారని పూడిమడక గ్రామానికి చెందిన వాలంటీర్లు దళిత నాయకులు ఈరిగల సంతోష్ కలిసి మంగళవారం పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశారు . తమను వాలంటీర్లుగా ఎందుకు తొలగించరాని అడగగా పూడిమడక సర్పంచ్ , ఆమె భర్త కులం పేరుతో దూషించి తరిమేశారని , తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు

# నిరాడంబరంగా కణితిగ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ రధాలమ్మ పండుగ మహోత్సవం



గాజువాక : 87 వ వార్డ్ పరిధి కణితి గ్రామ దేవతల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఎట నిర్వహించే గ్రామ దేవతల పండగలను కరోనా కారణంగ ఈ సంవత్సరం కణితి గ్రామ దేవత రథాల అమ్మ వారి పండుగ ను మంగళవారం నిరాడంబరంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పసుపు కుంకుమలు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని కరోనా మహమ్మారి కనుమరుగు అవ్వాలని దేశం,రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కణితి గ్రామ దేవత కమిటీ ఆధ్వర్యంలో దేవన్ రెడ్డిని సన్మానం చేసారు. అలాగే మార్పు శేషు ఆర్థిక సహాయంతో భక్తులు కు దేవన్ రెడ్డి కి గ్రామాకమిటీ సభ్యులు చేతులు మీదుగా తో మాస్క్ లు శానిటైజర్ ను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కణితి గ్రామ దేవత కమిటీ సభ్యులు ఎస్. ఎస్. విజయరామరాజ్, ప్రగడ వేణుబాబు, ఎస్. పెంటరావు,ప్రగడ శ్రీనివాస్,దుగ్గపు దానప్పలు, బి. మోదీనాయిడు , సి.హెచ్. సన్యాసిరావు, ముద్దపు దామోదర్, కోమటి. శ్రీనివాస్, బొడ్డ గోవిందా, మార్పు శేషు,బోండా గోవిందరాజులు, గోనప సన్యాసి నాయుడు, ప్రగడ శంకర్ రావు, దాసరి అప్పుడు,ఎస్. పాపారావు, ఎస్ ఈశ్వర్రావు, గాలి ఆనంద్, బుల్లెట్ రమణ, పూడి ఆనంద్, అధిక సంఖ్య లో భక్తులు మాస్క్ లు వేసుకొని సామాజిక దూరం పాటించి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

# 9న నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు

**- జిల్లా ఉపాధి కల్పన అధికారి జి.శ్రీనివాసరావు -**

శ్రీకాకుళం : బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ మరియు డెలివరీ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు 9న నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి జి.శ్రీనివాసరావు నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. జిల్లా పరిధిలో 15 బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయని, రూ.10వేల నుండి రూ.15 వేల వరకు జీతం, పిఎఫ్, ఇఎస్ఐ, ఇన్సెంటివ్స్ కూడా ఉంటాయని చెప్పారు. ఏదేని డిగ్రీతో పాటు బ్యాంకింగ్ సేల్స్ రంగంలో అనుభవం కలిగి 18 నుండి 28 ఏళ్లలోపు యువతీ యువకులు ఈ పోస్టులకు అర్హులని అన్నారు. అలాగే జిల్లాలో 50 డెలివరీ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయని, వీరికి రూ.13వేల జీతంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ, ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. యస్.యస్.సితో పాటు బైక్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి 18 నుండి 20 ఏళ్లలోపు యువతీ యువకులు ఇందుకు అర్హులని చెప్పారు. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఇన్నోవ్ పబ్లిక్ రిలేషన్స్ క్రింద నిర్వహించు ఈ ఇంటర్వ్యూలకు ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 9న ఉదయం 10.00గం.లకు డి.ఎల్.టి.సి / ఐటిఐ వద్దకు హాజరుకావాలని అన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమతో పాటు తమ బయోడేటా, విద్యార్హత ధృవపత్రాలు, ఆధార్ కార్డుతో హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో స్పష్టం చేసారు.

# మనం పీల్చే గాలిని రక్షించుకోవాలి

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ - పిసిబి ఆధ్వర్యంలో నీలి గ్రహం కోసం పరిశుభ్రమైన గాలి అంతర్జాతీయ దినోత్సవ (International day clean air for blue planet) కార్యక్రమాలు మనం పీల్చే గాలిని రక్షించుకోవాలి అనే పిలుపు తో నీలి గ్రహం కోసం పరిశుభ్రమైన గాలి అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమాలు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట రమణ కుమారి నేతృత్వంలో జివిఎంసి ప్రధాన కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కమిషనర్ డాక్టరు జి. సృజన పర్యావరణ పరిరక్షణకు, గాలి కాలుష్య నివారణకు పలువురు ఎక్స్పర్ట్ లను భాగస్వాములు చేశారు. ఈ సమావేశంలో సీఎంఓహెచ్ డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి మాట్లాడుతూ గాలి కాలుష్యం కాకుండా ఉండడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా "నీలి గోళం కోసం పరిశుభ్రమైన గాలి ప్రపంచ దినోత్సవం" నిర్వహిస్తున్న నేపథ్యంలో గాలి ఆవశ్యకత ప్రతి ఒక్కరికి విశదమౌతుంది అన్నారు. కృష్ణ యూనివర్సిటీ పూర్వపు ఉపకులపతి ఎస్. రామకృష్ణ రావు మాట్లాడుతూ విశాఖలో గాలి కాలుష్యం ఏ ప్రాంతంలో ఎలా ఉన్నది అనే అంశాలను వివరించారు. కాలుష్యం నివారణకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కోరారు. ఆంధ్ర యూనివర్సిటీ పర్యావరణ విభాగం విశ్రాంత ఆచార్యులు ఉదయభాస్కర రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయంగా గాలి కాలుష్యం వల్ల ప్రజలు సమస్త జీవావరణం ఎన్ని రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతుంది వివరించారు. ఆంధ్ర యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ పర్యావరణ విభాగం ఆచార్యులు బాల ప్రసాద్ మాట్లాడుతూ నీలి గోళం కోసం , గాలి పరిశుభ్రంగా ఉంచడానికి ఇటువంటి చర్యలు చేపట్టాలో అనే విషయాన్ని ఆయన వివరించారు. విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ ఎం.వి.వి.మురళీ మోహన్ మాట్లాడుతూ గాలి కాలుష్యం వల్ల ఎటువంటి జబ్బులు వస్తున్నది వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ" ఇంటర్నేషనల్ క్లీన్ ఎయిర్ ఫర్ బ్లూ ప్లానెట్" కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి విశ్రాంత అదనపు కమిషనర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, గ్రీన్ క్లైమేట్ టీం మెంబరు జె.వి.రత్నం, జివిఎంసి అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# నూతన విద్యా విధానం అమలుపై సిద్ధం కావాలి

సీఎం వచ్చే ఏడాది విద్యా కానుక కింద ఇవ్వనున్న వస్తువులపై సీఎంకు వివరాలు అందించిన అధికారులు విద్యాకానుక కింద ఇచ్చే వస్తువులు నాణ్యతగా ఉండాలని స్పష్టంచేసిన సీఎం వచ్చే ఏడాది నుంచి విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూ, స్పోర్ట్స్ డ్రస్ మంచి డిజైన్, నాణ్యత ఉండేలా చూడాలన్న స్వేచ్ఛ కార్యక్రమం కింద స్కూల్లో ఆడపిల్లలకు శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ కార్యక్రమం అక్టోబరు మధ్యంతరంలో కార్యక్రమం ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నామన్న అధికారులు

ఈ సమీక్షా సమావేశంలో పాఠశాల విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సర్వ శిక్షా అభయాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్వి, పాఠశాల విద్యాశాఖ సలహాదారు ఏ మురళీ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ (ఎస్‌సీఈఆర్‌టీ) బి ప్రతాప్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

సంవత్సరం పట్టణ ప్రాంతంలో 462 డెంగ్యూ కేసులు, ఏజెన్సీ మండలాలలో 708 మలేరియా కేసులు, విశాఖలో 24 చికున్ గున్యా కేసులు నమోదయ్యాయని, ఎక్కడయితే ఈ కేసులు గుర్తించ బడ్డాయో ఆ ప్రాంతంలో ప్రబల కుండా ప్రజలకు చికిత్స అందించడం ఆ చుట్టు ప్రక్కల ప్రాంతంలో ప్రత్యేక క్యాంపులను పెట్టి రక్త పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ కు సూచించారు. అన్ని పి.హెచ్.సి, సి.హెచ్.సిలలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఏజెన్సీ, మారు మూల ప్రాంతాలలో విషజ్వరాల భారిన పడిన ప్రజలకు ఆశ, ఎ.ఎన్.ఎం , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు , ఇంటింటి సర్వే చేసి వ్యాధి గ్రస్తులను దగ్గరలో గల ఆసుపత్రికి తీసుకు వెళ్లి సరైన వైద్యాన్ని అందించాలన్నారు. వర్షాలు, వ్యాధులు తగ్గేవరకు ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం , పంచాయితీ సిబ్బందితో ప్రజలకు పారిశుధ్యం పై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏజెన్సీ లో దోమ తెరలను పంపిణీ చేస్తున్నారని అదే విదంగా ఎక్కువ కేసులు నమోదవుతున్న పట్టణ ప్రాంతాలలో కూడా దోమ తెరలను పంపిణీ చేయాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో ప్రజలను, అధికారులను ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి వ్యాధుల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలు, డ్రైనేజిలలో దోమల లార్వ అభివృద్ధి చెందకుండా గంబూషియ చేపలను వేయాలన్నారు. అధికారులందరూ అంకిత భావంతో పని చేస్తున్నారని ప్రభుత్వం తరుపున ప్రత్యేక సహకారం ఉంటుందన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం సూక్ష్మ స్థాయిలో ఆలోచిస్తారని, విశాఖలో మలేరియా, డెంగ్యూ కేసులు ఎక్కువగా ఉన్నాయని వాటి నియంత్రణకు, తీసుకోవల్సిన జాగ్రత్తలపై వెంటనే సమీక్షించాల్సిందిగా ఆదేశించారన్నారు. డెంగ్యూ వ్యాధిని

ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకు వచ్చిన ఘనత మన ముఖ్యమంత్రిదేనన్నారు. వైద్య, పంచాయితీ సిబ్బంది ఇంటింటి ఫీవర్ సర్వే చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రతి సంవత్సరం వస్తాయని, వాటిని కట్టడి చేయడానికి తీసుకోవల్సిన చర్యలపై ఆశా, ఎ.ఎన్.ఎం. సచివాలయ సిబ్బంది, డాక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి మామూలు స్థితికి తీసుకు రావాలన్నారు. బ్లెడ్ బ్యాంకులలో బ్లెడ్ నిల్వలు, ప్లేట్ లెట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అక్టోబరు 15 నుండి పాడేరు, నవంబరు 1 నుండి అరకు ఏరియా ఆసుపత్రులలో సర్జరీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారని, వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు 3 మెడికల్ కాలేజీలను ఇచ్చారని, వైద్య అభివృద్ధికి కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు సంబందించి పంచాయితీలో గల జనరల్ ఫండ్స్ ను ఉపయోగించాలని సూచించారు. జిల్లా పరిషత్ సి ఇ ఓ తో కో ఆర్డినేట్ చేసుకొని ఫాగింగ్ మిషన్లను ఆయా గ్రామాలలో ఉపయోగించే విదంగా చూడాలన్నారు. వ్యాధులు రాకుండా చూడడం, వచ్చిన తరువాత వ్యాధిని గుర్తించడం , గుర్తించిన వ్యాధికి సరైన చికిత్సను అందించాలన్నారు. కరపత్రాలు , ఆడియో వీడియోల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని ముందస్తు చర్యలను చేపడుతున్నామన్నారు.

జిల్లాలో డెంగ్యూ టెస్టులను ఎక్కువ చేస్తున్నామని 60 శాతం కేసులు పట్టణ ప్రాంతంలో నమోదయ్యాయన్నారు. ఇంకా పరీక్షలు అధిక మొత్తంలో నిర్వహించేందుకు డెంగ్యూ, రాపిడ్స్ ను రప్పిస్తున్నామన్నారు. కేసులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలలో వారంలో రెండు రోజులు డ్రైడే పాటిస్తున్నామని పరిసర ప్రాంతాలలో పారిశుధ్యనిర్వహణ, ఫాగింగ్ చేయిస్తున్నామని అన్ని ఏరియాలలో జి.వి.ఎం.సి వాహనాల ద్వారా ప్రచారం జరుగుతున్నదన్నారు. బ్లెడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహిస్తున్నామని ప్లేట్ లెట్స్ నిల్వలు ఉంచుతున్నామని తెలిపారు. మలేరియాకు సంబందించి ఈ సంవత్సరం సెప్టెంబరు నాటికి విజెన్సీ (623), గ్రామీణ (64), పట్టణ (21), మొత్తం 708 కేసులు నమోదయ్యాయన్నారు. డెంగ్యూ కు సంబందించి ఏజెన్సీ (35), గ్రామీణ (192), పెరి అర్బన్ (46), అర్బన్ (189) మొత్తం 462 కేసులు నమోదయ్యాయన్నారు. చికున్ గున్యా కు సంబందించి మొత్తం 24 కేసులు జిల్లాలో నమోదయ్యాయని మంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, నగరమేయర్ హరి వెంకట కుమారి, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, కరణం దర్మశ్రీ, కె.భాగ్యలక్ష్మి, గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు, జి.వి.ఎం .సి కమిషనర్ జి.సృజన, పి ఓ ఐ.టి.డి.ఎ. రోణంకి గోపాలకృష్ణ, వైద్య అధికారులు తదితరులు హాజరయ్యారు.

# డెల్లాయిట్‌కు 48 మంది గీతం విద్యార్థుల ఎంపిక

**నూతన విద్యా సంవత్సరంలో ప్రారంభమైన ప్రాంగణ నియామకాలు**




విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తూ ఆఖరి ఏడాది లోకి ప్రవేసించిన విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు ప్రారంభం అయ్యాయి. ఇటీవలే ఎడోబ్ కంపెనీ రూ.41 లక్షల రూపాయల వార్షిక వేతనంతో గీతం విద్యార్థినిని ఎంపిక చేయగా తాజాగా గత రెండు రోజులుగా ప్రముఖ కంపెనీ డెల్లాయిట్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 48 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ సి.ఎ.శ్రీరామ్ మంగళవారం తేది:07-09-2021న వెల్లడించారు. విద్యార్థులను ఆన్‌లైన పరీక్ష, గ్రూఫ్ డిష్కసన్, వ్యక్తిగత ఇంటర్వ్యూ, హెచ్ఆర్.రౌండ్ ద్వారా సంస్థ ఎంపిక చేసుకుందన్నారు. డెల్లాయిట్ కంపెనీలోని ఇన్నోవేషన్ ఆండ్ ఆటోమేషన్, టెక్నాలజీ అనలిస్ట్-రిస్క్ అండ్ ఫైనాన్సియల్ అడ్వైజర్, గ్లోబల్ డిజిటల్ అప్లికేషన్ స్టూడియో, డెల్లాయిట్ అప్లికేషన్ స్టూడియో విభాగాలలో విద్యార్థులు పనిచేయవలసి ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ. 7.6 లక్షల వార్షిక వేతనం లభించనున్నదని తెలిపారు. ఆఖరి ఏడాది ఇంజనీరింగ్ తరగతలకు హజరవుతున్న విద్యార్థులకు ఇంటి నుంచే ఈ ఉద్యోగ పరీక్షలకు హజరయ్యేలా శిక్షణ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. మరికొన్ని సంస్థలు గీతం విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే ప్రాంగణ నియామకాలు ఈ నెలలో జరపడానికి ఆసక్తి కనబరిచాయని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులును గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అభినందించారు.

## జాతీయ స్థాయి కిక్ భాక్సింగ్ లో సత్తా చాటిన ఆంధ్ర క్రీడాకారులను

## అభినందించిన రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షులు కెఎన్ఆర్



గాజువాక : ఇటీవల ఆగస్టు నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు గోవాలో జరిగిన జాతీయ స్థాయి సీనియర్ కిక్ బాక్సింగ్ పోటీలలో గెలుపొందిన క్రీడా కారులకు మంగళవారం రాష్ట్ర కిక్ బాక్సింగ్ గౌరవ అధ్యక్షులు కర్ణంరెడ్డి నరసింగరావు అభినం దించి మెడల్సుని ప్రధానం చేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ గోవాలో జరిగిన జాతీయ స్థాయి కిక్ భాక్సింగ్ పోటీలలో మన రాష్ట్రం నుండి వివిధ కేటగిరీలలో మొత్తం 34 మంది పాల్గొనగా అందులో ఎస్. చంద్ర శైవర్ధన్ -3వ స్థానం బ్రాంజ్ మెడల్, వి.కోమల్ కిరణ్- 3వ స్థానం, కె దుర్గా ప్రసాద్ - 3వ స్థానం, ఎం.మధు - 3వ స్థానం, గర్షణ కుమార్ - 3వ స్థానం బ్రాంజ్ మెడల్, ఉమాదేవి 2వ స్థానం సిల్వర్ మెడల్, ,బెనర్జి నాయుడు - 2వ స్థానం సిల్వర్ మెడల్, సాధిం చారని తెలిపారు.

మొత్తం 11 మంది గెలుపొందారని వీరిలో ఇద్దరు సిల్వర్ మెడల్సు తొమ్మిది మంది బ్రాంజ్ మెడల్సు గెలుపొందారని చెప్పారు. వీరందరికి అబినం దనలు తెలిపామన్నారు. వీరి గెలుపుకు కారకులైన రాష్ట్ర అధ్యక్షులు టెంకి.దుర్గా ని మెమెంటో ఇచ్చి అబినం దనలు తెలిపారు. కార్య క్రమంలో రాష్ట్ర టెక్నికల్ టీం ఛీఫ్ మాస్టర్ నారాయణరావు, కోచ్ వి. శివ శంకర్, టీమ్ మేనేజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారం

## గర్భిణీ, బాలింతలకు ఎంతగానో ఉపయోగపడుతుంది

### జివియంసి 32వవార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారం గర్భిణీ, బాలింతలకు ఎంత గానో ఉపయోగపడుతుం దని జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగ రాజు అన్నారు.పౌష్టికాహార మాసోత్సవం సందర్భంగా మంగళవారం వార్డు పరిధి లోని మూడు అంగన్వాడి కేంద్రాలలోను గర్భిణీ లకు, బాలింతలకు కందుల నాగరాజు చేతులమీదుగా పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసే ఈ పౌష్టికాహారాన్ని సద్విని యోగం చేసుకోవా లన్నారు. ప్రభుత్వం బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందచేసే కార్య క్రమంలో తాను కూడా భాగస్వామిని కావడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది వై.తులసి, ఎస్.కే.పీ.సుల్తానా, ఆర్.మంగరాజు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికా హారాన్ని అందజేయడంలో సహాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో జానకి, ఉమా కుమారి, దుర్గ, అలేఖ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



**ప్రతి మంగళవారం నిర్వహించు అష్టదళ పద్మారాధన మరియు ప్రతి మాసంలో మొదటి మంగళవారం నిర్వహించు లక్ష కుంకుమార్చన కూడా నిర్వహించడం జరిగినది.**

## 61వ వార్డులలో జెడ్సీ హెల్త్ ఆఫీసర్ పర్యటన



ములగాడ: జివియంసి 61వ వార్డు జనతాకాలనీలో జోన్ - 5 కమీషనర్ మేడపురెడ్డి మల్లయ్య నాయడు, హెల్త్ ఆఫీసర్ రాజేష్ లు మంగళవారం విస్తృతంగా పర్యటించి డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధులపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రోజు రోజుకు ఉధృతమవుతున్న తరుణంలో ప్రజలంతా డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర వ్యాధుల పట్ల అవగాహణ ఏర్పర్చుకోవా లన్నారు. సచివాలయ సెక్రటరీలు, వాలెంటీర్లు, మలేరియా సిబ్బంది తమకు కేటాయించిన గృహాలలోనూ, గృహ పరిసరాలలోనూ యాంటి లార్వల్ ఆపరేషన్ ను పక్కాగా నిర్వహించాలన్నారు. వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నం దున జ్వరాలు కూడా అధికంగా నమోదవు తున్నాయని కాబట్టి ప్రజలకు సీజనల్ వ్యాధులపై వారికి అర్ధమయ్యే రీతిలో అవగాహణ కల్పించా లన్నారు. ముఖ్యంగా సచివాలయ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రతీరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటలలోపు తమకు కేటాయించిన గృహాలను సందర్శించి వారి బాగోగులను తెలుసుకొని వారి గృహాలలో ఉన్న నీటి నిల్వలను తణిఖీ చేసి అందులో డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా కారక దోమలు (లార్వా) ఉన్నట్లయితే వాటిని ఆ ఇంటి నివాసి తులతో తొలగింపజేయాలని సూచించారు. ఏది ఏమైనప్పటికీ ఈ ప్రాంతంలో డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా వంటి వ్యాదుల విజృంభనను అదుపు చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత కార్పొరేటర్ దాడి సూర్యకుమారి భర్త పారిశ్రామిక ప్రాంతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దాడి (డిపో) సత్యనారాయణ, వార్డు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, శానిటరీ ఇనిస్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్, మలేరియా ఇన్స్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ రోమాల వేణుబాబు, మల్కాపురం మలేరియా విభాగం సూపర్ వైజర్లు నూనెల శ్రీనివాస్ యాదవ్, దుల్లా శ్రీనివాసరావు, వార్డు మలేరియా సూపర్ వైజర్ ఈశ్వరావు తదితరులతో పాటు సచివాలయాల సిబ్బంది, స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పిల్లల ప్రవర్తన లో జరిగే మార్పులు పై శిక్షణ కార్యక్రమం



భీమునిపట్నం : ఎస్ ఓ ఎస్ చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ బలోపిత కార్యక్రమం ద్వారా స్థానిక తోటవీది లో పెరెంటింగ్ స్కిల్స్ లో బాగంగా తోటవీధి మరియు రాయిప్పాలెం కు చెందిన వితంతు ఒంటరి మహిళలకు నిరుపేద మహిళలకు పిల్లల పెంపకం లో తల్లి పాత్ర అలాగే పిల్లల ప్రవర్తన లో జరిగే మార్పులు పై శిక్షణ కార్యక్రమానికి ప్రముఖ మానసిక వైద్యులు అండ్ సైకాలజిస్ట్ డి జెట్లీ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతీ తల్లి పిల్లలు యొక్క అసక్తి అవసరాలిని గుర్తించాలని పిల్లల మనో బావాలను గౌరవించాలని వారి చెప్పిన విషయాలను నమ్మాలని అప్పుడే తల్లి పిల్ల మధ్య మంచి సంబంధాలు ఏర్పడు తాయని ప్రతీ ఒక్కరు మనసు పెట్టీ చేస్తే ప్రగతి మంచి ఫలితాలని పొందగలమని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రోజెక్ట్ ఇన్ ఛార్జ్ కె దుర్గ రాజు కో ఆర్డినేటర్ వి.సత్యనారాయణ యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డివిఎం నాయుడుకు బీజేపీ నాయకుల సత్కారం

చోడవరం : ఇటీవల జరిగిన ఏపీయూడబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన డి వి యం నాయుడుకు చోడవరం భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అందరికీ తెలిసే విధంగా పాత్రికేయులు పనిచేస్తారని, వారిని గౌరవించడం సంతోషంగా ఉందన్నారు. పాత్రికేయ వృత్తిలో సుదీర్ఘకాలంగా పనిచేసిన డి వి ఎం నాయుడు కు చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయన కృషి, మంచితనానికి నిదర్శనమని, ఇలాంటి మరిన్ని పదవులు వరించి సమాజ సేవ చేయాలని ఆకాంక్షించారు. అలాగే చోడవరం ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన సానా సతీష్( ఈనాడు), శ్రీ రామ్ రెడ్డి రమణ,(సాక్షి) సతీష్(విశాలాంధ్ర), దాడి సత్యనారాయణ( విజయ భాను) తదితరులకు అభినందలు తెలిపారు. అనంతరం డి వి ఎం. నాయుడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, వెంకన్నపాలెం అన్నపూర్ణ ఆశ్రమం నిర్వాహకులు రే జిటి నరసింహాచారి( చారి) , బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు తాళపు రెడ్డి మోహిని, మండల ఇంచార్జ్ కందర్ప రమణమూర్తి, పదాధికారులు దేవరపల్లి చంటి, నల్ల తాతాజీ, పోతల శ్రీను, భాస్కర్, దొడ్డి శివ, దాడి వెంకట వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రతిమలను పూజించండి..

### పర్యావరణాన్ని పరిరక్షించండి - గోడపత్రికలు, కరపత్రికలు ఆవిష్కరణ : వివేకానంద సంస్థ



విశాఖపట్నం : వినాయక చవితికి మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలనివిశాఖ, వన్టౌన్లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ భక్తులకు విజ్ఞప్తి చేసింది. మట్టి గణపతితో.. పర్యావరణానికి జరిగే మేలును ప్రజలకు తెలియజేయడానికి, వారిలో చైతన్యం తీసుకు రావడానికి.. విస్తృత ప్రచారానికి సంస్థ సభ్యులు శ్రీకారం చుట్టారు. వాడ వాడలా ప్రచారం కోసం.. గోడ పత్రికలు, కర పత్రాలు విడుదల చేశారు. ప్లాస్టర్-ఆఫ్-పారిస్ విగ్రహాల కారణంగా నీరు, భూమి, గాలి కలుషితం అవుతాయని సంస్థ అధ్యక్షుడు ఎస్.అప్పారావు ఆందో ళన వ్యక్తం చేశారు. కరోనా నిబంధనలు పాటిస్తూ ప్రతీ కుటుంబం ఇంట్లోనే వినాయక చవితి జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సోదర భావంతో ఉంటారు

అచ్యుతాపురం : పూడిమడక గ్రామ పంచాయితీలో అన్ని కులాలు వారు సోదర భావంతో ఉంటారని సర్పంచ్ చేపల సుహాసిని అన్నారు . సోమవారం సర్పంచ్ విలేకర్లతో మాట్లాడుతూ పూడిమడకలో 66 వాలంటీర్లలో 15 మంది దళిత వాలంటీర్లు ఉన్నారు. రిజర్వేషన్ ప్రాతిపదికన 11 మందికి కల్పించాల్సి ఉండగా 15 మంది విధులు నిర్వహిస్తున్నారు. అధికారి తొలగించిన 25 మంది వాలంటీర్లే విషయంలో తనకు గాని, తన భర్తకు సంబంధం లేదన్నారు. తొలగించిన 25 మంది వాలంటీర్లు తమ ఇంటికి గాని, తన ఎదుటకు ఎప్పుడు వచ్చింది లేదన్నారు.

## సచివాలయాల మహిళా పోలీసులకు అవగాహన



భీమునిపట్నం : సచివాలయం పరిధిలో ఉండే మహిళా పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలని భీమిలి పోలీస్ స్టేషన్ సీఐ రమణ అన్నారు భీమిలి పరిధిలోని సచివాలయాల మహిళా పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పోలీసులు ఎంతో బాధ్యతగా ఉండాలని అన్నారు.

ఎవరైనా ఫిర్యాదు చేయడానికి వచ్చినట్లయి న వారితో మర్యాదగా ఉండాలని తెలిపారు. వారు ఇచ్చిన ఫిర్యాదును అన్ని కోణాల్లో పరిశీలించి తప్పు ఎలా జరిగింది ఎవరు చేశారనే విషయాలు తెలుసుకున్న తరువాత కేసు నమోదు చేయాలని అన్నారు.

## వినాయక చవితి పండగ రద్దును పునః పరిశీలించాలి

### మాజీ మంత్రి శ్రావణ్ కుమార్



అరకులోయ : ప్రతి ఏడాది ది ఘనంగా జరుపుకుంటున్న వినాయక చవితి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ లేఖ పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశం, రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంస్కృతి సాంప్రదాయంగా వస్తున్న ఈ పండుగను జరుపుకోవడం ని రద్దు చేయడం దురుద్దేశ పూరితం సాంప్రదాయ విరుద్ధమని ఈ నిర్ణయం వలన భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని మంత్రి తెలిపారు. ఇది ఇలా ఉండగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పలు కార్యక్రమాలు నిర్వహించి కోవిడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని, దేశంలో హిందూ సాంప్రదాయ కు అనుగుణంగా జరుపుకుంటున్న మొదటి పండగను రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం ప్రజా వ్యతిరేక విధానానికి నిదర్శనమని శ్రావణ్ తెలిపారు. అదేకాకుండా ప్రజావ్యతిరేక విధానాలు భారీగా పెంచడం వలన బడుగు బలహీన వర్గాలు రోడ్డున పడవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర ఏళ్ల కావస్తున్న ఎన్నికల హామీలో భాగంగా సిపిఎస్ రద్దు, పిఆర్సి, అమలు చేస్తామన్న మాట బుట్టదాఖలు అయ్యాయి అన్నారు. రాష్ట్రంలో భూ కుంభకోణం పై జరుగుతున్న చర్చలు నిరాశన్నీ పక్కదారి పట్టించేందుకే వినాయక ఉత్సవాలను రద్దు చేశారన్నారు. మత, కుల ప్రాంతీయతత్వం రెచ్చగొడుతూ దొంగే దొంగ దొంగ అన్నట్టు మీ మతతత్వాన్ని తెలుగుదేశానికి అంటగట్టే కుట్ర చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా జెడ్పిటిసి అభ్యర్థిని కార్తీకో అరుణ కుమారి,ఎంపీటీసీ అభ్యర్థి పొద్దు అమ్మాన్న ,ఎల్.బి కళావతి,వి. ద్రౌపతి, టిడిపి మండల నాయకులు చందు, వయాబారికి కామరాజు, కొర్ర సిమోన్ ,త్రినాధ్ సాయిరాం.మాజీ సర్పంచ్ మహదేవ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం : కలెక్టర్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న సూర్యకుమారి

విజయనగరం : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. జిల్లా స్థాయి పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్లో నిర్వహించారు. జిల్లాలో పారిశ్రామిక రాయితీల కోసం వచ్చిన 44 దరఖాస్తుల్లో రెండు మినహా.. మిగిలిన వాటికి ప్రభుత్వం నుంచి రూ.1.67 కోట్లు వచ్చేలా సిఫార్సు చేస్తూ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ఫెర్రో ఎల్లాయిస్ ఉత్పత్తిదారుల సంఘం ఉపాధ్యక్షుడు పీఎస్ఆర్ రాజు మాట్లాడుతూ ఎల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్తు రాయితీలే కీలకమని చెప్పారు. జూట్ పరిశ్రమకు ప్రభుత్వ రాయితీలు వచ్చేలా చూడాలని ఆ పరిశ్రమల ప్రతినిధి సునీల్ బవారియా కోరారు. 1168 ఎకరాల్లో చిన్న పరిశ్రమల పార్కును ఏర్పాటు చేస్తున్నామని, 2023 నాటికి రూ.2 వేల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చేలా చర్యలు చేపడుతున్నామని, అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని జిందాల్ సంస్థ ప్రతినిధి కోరారు. జేసీ జె.వెంకటరావు, డీఆర్వో ఎం.గణపతిరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ జీఎం శ్రీధర్ పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ....

మన దేశం ఏ సమస్యల్లో చిక్కుకున్నా సామరస్యంతో, శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ ఏ దేశంపైనా దాడి చేయలేదని, చైనా వలె ఆకస్మిక దురాక్రమణలకు పాల్పడలేదని పీవీ అన్నారు. దేశ రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చైనాతో యుద్ధం సమయంలో దేశ యువతనుద్దేశించి పీవీ నరసింహారావు రాసిన ప్రత్యేకం వ్యాసం ఇది.

గత పదిహేనేండ్లలో మన విదేశాంగ ఆంతరంగిక విధానాల్లో బింబప్రతిబింబ భావమెంత వరకు కనిపించింది? ప్రపంచ దేశాలన్నింటికీ శాంతిపాఠాలు చెప్పి మనం చిల్లర మల్లర ఆంతరంగిక వ్యవహారాల్లో అశాంతి మార్గాలను అవలంబించకూడదు. విశ్వమానవ సమైక్యతను, సమానత్వాన్ని ఉద్బోధించిన మనం అడుగడుగునా కుల, మత, వర్గ, వ్యక్తి ద్వేషాలకు అవకాశమివ్వకూడదు.

మన దేశం శాంతి కాముకదేశం. మన జాతి ఎన్నడూ ఒకరితో కయ్యానికి కాలు దువ్వలేదు. మరొక దేశంపైన దాడి చేయలేదు. ఒకరి భూభాగం పైన కన్ను వేయలేదు. విశ్వ మానవ సౌభ్రాతృత్వానికీ, శాంతియుత సహజీవనానికీ మనమే బాటలు వేశాం. ఎంత విషమ సమస్యనైనా సరే, సామరస్యం ద్వారా పరిష్కరించవచ్చునని విశ్వసించాం. ఆ విశ్వాసాన్ని పురస్కరించుకొని అనేక సమస్యల పరిష్కారంలో సముచిత పాత్ర నిర్వహిస్తూ వచ్చాం. ఇదే మన సిద్ధాంతం. ఇదే మన సంప్రదాయం.

కానీ కాలం తారుమారైంది. శాంతికాముకత్వమంటే బలహీనత అనీ, సామరస్య ప్రవృత్తి అంటే చేతగానితనమనీ, సహజీవన విధానమంటే నిష్క్రియత్వమనీ- మన పొరుగుదేశమైన చైనా పాలకులు అపార్థం చేసుకున్నారు. అవసరమున్నా లేకున్నా యుద్ధానికే అలవాటుపడ్డ వారైనందున శత్రుదేశమేదీ అనువుగా కనపడలేదని మిత్రదేశంపైనే బలమదాలను ప్రదర్శించబూనారు. ప్రపంచ చరిత్రలో ఇటీవల కనీవినీ ఎరుగని అమానుషత్వం, శఠత్వం, సామ్రా జ్య కాంక్ష వారివేనన్న శాశ్వత దుష్కీర్తిని సాధించు కున్నారు. అయితే చైనా సేనల ఆకస్మిక దురాక్రమణకు భారతదేశం మరింత కాకలు తీరిందే కానీ చలించలేదు, ఛిన్నాభిన్నం కాలేదు. దేశ చరిత్రలో ఎన్నడూలేని ఉత్సాహం, ఐక్యభావం, నవ చైతన్యం చైనా దండయాత్ర ఫలితంగా వెల్లివిరిశాయి. ఈ నవ చైతన్యాన్ని సంఘటితపరచడమే నేడు మన ప్రథమ కర్తవ్యం.

ఏ ఉద్యమమైనా యువజనుల ఉత్సాహంతోను, అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతోను ముందుకు సాగుతుంటుంది. కావున నేటి దురాక్రమణను ప్రతిఘటించే కార్యక్రమం కూడా ప్రజా ఉద్యమ స్వరూ పం దాల్చవలెనంటే యువకులే దానికి వెన్నెముకగా నిలువక తప్పదు. దేశ రక్షణ కార్యక్రమంలో యువకులు ఏం చేయాలో చెప్పాలంటే, ఇంతవరకు యువకులేం చేస్తూ వచ్చారో క్లుప్తంగా సమీక్షించడం అసంగతం కాదనుకుంటాను. స్వాతంత్ర్యాన్ని ఒకసారి సాధించామంటే చాలు, అది ఎల్లకాలం సుస్థిరంగా తనంత తానే ఉంటుందన్న భావం మన దేశంలో కనీసం పరోక్షంగానైనా ప్రబలిందని అంగీకరించాలి. స్వాతంత్ర్య సముపార్జనం సందర్భంలో అశేష త్యాగాలు చేసి అచంచల దీక్షను ప్రదర్శించిన దేశ సేవకులెందరో రంగం నుంచి రాలిపోవడమో, తప్పుకోవడమో జరిగింది. నేటి యువకుల్లో చాలామంది స్వతం త్ర వాతావరణంలోనే జన్మించినవారు, బుద్ధి తెలిసినవారు. స్వాతంత్ర్య ఫలితాలకై పరస్పరం పోటీలు పడుతున్న సందర్భంలోనే వారి చైతన్యం ప్రారంభమైంది. వారు మల్లెపూలలా కనిపించే బియ్యాన్ని మాత్రమే చూశారు. కానీ ఎన్నిసార్లు దున్నితే, ఎన్ని నెలలు కష్టపడితే, ఎన్ని వడగండ్లను సహిస్తే, ఎన్ని కొడవళ్ళతో కోస్తే, చివరికి ఎన్ని రోకండ్లతో దంచితే ఆ బియ్యం తయారయ్యాయో తెలుసుకుంటేనే కాని వాటి విలువ తెలియదు. కావున భారత స్వాతంత్ర్య సమర చరిత్రను సమగ్రంగా తెలుసుకొని కేవలం మేధాపరంగానే కాక భావనాత్మకంగా నాటి త్యాగపూరిత వాతావరణంలో తాదాత్మ్యం పొందడం నేటి యువకుల ప్రథమ కర్తవ్యమైయున్నది.

# సాంకేతికతతో విద్యా అసమానతలకు చెక్



న్యూఢిల్లీ: దేశంలోని విద్యావ్యవస్థలోని అసమానతలను నిర్మూలించడంలో నేషనల్ డిజిటల్ ఆర్కిటెక్చర్ (ఎన్-డీఈఆర్) ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షక్ పర్వ్ -2021ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను నిర్మూలించటంలో నేషన్ డిజిటల్ ఆర్కిటెక్చర్(ఎన్-డీయర్) కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సాంకేతికత విద్యా వ్యవస్థలోని లోపాలను సవరించి, ఆధునీకరించడమే కాక విద్యా సంబంధ కార్యకలాలపాల్లో "సూపర్ కనెక్ట్" గా పనిచేస్తోందని" తెలిపారు. "సాంకేతికత యూపీఏ బ్యాంకింగ్ రంగాల్లో ఏ విధంగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిందో.. అలాగే విద్యావ్యవస్థలో మరిన్ని సంస్కరణలు తీసుకువస్తోంది. రానున్న కాలంలో సాంకేతికత.. విద్యలో ప్రధాన భాగం అవుతోంది" అన్నారు మోదీ.

**సరికొత్త థీమ్‌తో...**

శిక్షక్ పర్వ్ -2021 "నాణ్యత, సుస్థిర పాఠశాలలు", "భారత పాఠశాలల నుంచి నేర్చుకోవడం" వంటి వినూత్నతనమైన థీమ్‌తో ప్రోత్సహించనున్నట్లు మోదీ తెలిపారు. విద్యకు సంబంధించి మాత్రమే కాక దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలో నాణ్యమైన విద్య, మౌలిక వసతులు ఉండేలా ప్రోత్సహించడమే ఈ థీమ్ ముఖ్య ఉద్దేశమని మోదీ పేర్కొన్నారు.

**లోపాలను అధిగమించేలా...**

"సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" తో "సబ్కా ప్రయాస్" అనే నినాదానికి విద్యాంజలి 2.0 వేదిక కానుందని మోదీ వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేలా ప్రైవేట్ రంగం తమ వంతు సహకారం అందిచాలంటూ మోదీ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో బోధన, అభ్యాసన, మౌలిక వసతులు వంటి తదితర లోపాలను అధిగమించడానికి స్కూల్ క్వాలిటీ అసెస్‌మెంట్ అండ్ అస్యూరెన్స్ ఫ్రేమ్ వర్క్(స్కాఫ్)ని ప్రారంభించినట్లు మోదీ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి శిరీషకు
# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నదియా




పరవాడ : పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సతీమణి రాంపురం సర్పంచ్ అన్నంరెడ్డి శిరిష జన్మదిన వేడుకులు మంగళవారం అయన స్వగ్రహంలో అంగరంఘ వైభవంగా జరిగాయి. ఈమెకు ఎంఎస్ ఎం ఇ డైరెక్టర్ నదియా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైకాపా మహిళా నాయకురాలు అశాజ్యోతి, లక్ష్మి తథితర్లూ పాల్గోన్నారు.

### వాయిద్య కళాకారులకు జీవనభృతిని కల్పించాలి

కాకినాడ : గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసి,నాయీబ్రాహ్మణ వాయిద్య కళాకారులకు జీవనభృతిని కల్పించాలని కోరుతూ జిల్లా వాయిద్య కళాకారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా తూర్పుగోదావరి జిల్లా నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో నాయి బ్రాహ్మణ కులంలో ఉన్న సుమారు 50 వేల మందికి పైగా కళాకారులు వాయిద్య వృత్తి పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారనిఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కె.కె రాజుని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతనంగా నియమితులైన వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు



సీతమ్మధార : నూతనంగా నియమితులైన రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆళ్ళ శివగణేష్ ,రాష్ట్ర నెడ్ క్యాప్ డైరెక్టర్ జి.వసంత్ రావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తింపు ఇస్తుందని అలాగే ఈ పదవిలో చిత్తశుద్ధితో పనిచేసి ఇటు పార్టీకి అటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## సమయం

# పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోట దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దదమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం


కవిత రచన :
సి. ప్రతాప్

# పంచాంగం

మాసం : భాద్రపదం; తిథి: విదియ రా.తె.4.14; ఉత్తర రా.6.10; వ.రా.2.17ల 3.49.

**బుధవారం 08-09-2021**

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన



# సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మ్యం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడై%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమై% భక్తుడై%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతములోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులై% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకై%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులై% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

## సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఏథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చిం చాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

### జనసేన నాయకులపై

## వైసీపీ నాయకులు దాడులను ఖండించండి

### జనసేన అరకు నియోజకవర్గ నాయకుడు దురియ సాయిబాబా



అరకులోయ: శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలస నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు పేడాడ రామ్మోహన్‌రావు పై వైసీపీ నాయకులు గుండాల ప్రవర్తించి దాడులను రాష్ట్ర ప్రజలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరు ఖండించాలనీ జనసేన పార్టీ జనసైనికుడు ఎక్స్ ఎంపిటిసి దురియా సాయి బాబా, ఓ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సమస్యల మీద అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఆయా సమస్యలు వెలికితీసి పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నటువంటి జనసేన పార్టీ నాయకులు రామ్మోహన్ రావు మరియు జనసైనికుల పై వైసిపి గుండాలు దాడి చేయడం దీన్ని తీవ్రంగా జనసేన పార్టీ అరుకు నియోజకవర్గం నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామని ఎవరైతే జనసేన పార్టీ నాయకులపై దాడులు చేశారు వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దేశంలోని ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి ప్రజలకు అందిస్తానని ఈ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని ప్రతిపక్షం గా ఉన్నప్పుడు చెప్పినటువంటి ప్రస్తుత ప్రభుత్వం ఉన్నటువంటి వైఎస్ జగన్ రెడ్డి గారు అప్పట్లో ఇచ్చినటువంటి వాగ్దానాలను గాలికి వదిలేసి, సమస్యలను వెలికితీసి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సమ స్యలు ప్రభుత్వం దృష్టికి తీసు కెళితే సమస్యను పరిష్కారం చేయడం చేతకాక జనం కోసమే జనసేన నిత్యం జనం కోసం పని చేస్తున్నటువంటి జనసేన పార్టీ నాయకులపై గుండాల చేత దాడులు చేయించడం ఇది సమంజసం కాదని ఇకపైన ఇటువంటి పరిస్థి తులు రానివ్వకుండా ప్రభుత్వం వైసిపి నాయ కుల పద్ధతులు మార్చుకోనెల వారి పై దృష్టి సారించాలని వీటిపై రాష్ట్ర ప్రజలు గమనిస్తు న్నారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు ఏ పద్ధతిలో ఎప్పుడు ఎలా తీర్పు ఇవ్వాలో తెలుసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో ఏ మూలలో చూసిన యువతీ యువకులలో మార్పు మొదలైందని రాబోయే రోజుల్లో జనసేన నాయకులపై ఇటువంటి దాడులు పునరావృతం అయితే రాష్ట్ర ప్రజలు వైసీపీ నాయకులకు సరైన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

### పార్లమెంటరీ జిల్లా కార్యాలయంలో

## జిల్లా పదాధికారుల సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ విశాఖ పట్నం పార్లమెంటరీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు కుమార్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత పటిష్టత, పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తల నిర్మాణం మొదలైన అంశాల గురించి వక్తలు దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకత్వం ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా మండల మరియు బూత్ స్థాయిలో, వారం రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. బీజేపీ విశాఖపట్నం జిల్లా ఇంఛార్జి కోడూరి లక్ష్మి నారాయణ, అనకాపల్లి జిల్లా ఇంఛార్జి ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి, అరుకు జిల్లా ఇంఛార్జి పరశు రామ రాజు, యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సబ్బవరం నుండి లంకెలపాలెం రోడ్డు అధ్వానం



సబ్బవరం : లంకెలపాలెం నుంచి సబ్బవరం వెళ్లే రోడ్డు ప్రయాణం అంటే ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఈ రోడ్డు పెద్దపెద్ద గోతులు పడి పాడైపోవడం వలన ఈ రోడ్డు పైన వాహన దారులు మరియు ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. దీనికితోడు ఈ మధ్యకాలంలో వాహనాల మొత్తం ఇదే రోడ్డుమీద ప్రయాణిం చడం వలన దుమ్ము ధూళి తో పాటు అధిక సంఖ్యలో వాహనాలు రావడం వలన నిత్యం ట్రాఫిక్ తో కిలోమీటర్ల పొడవునా వాహనాల ఆగిపోయి చుట్టు పక్కల ఉన్న ప్రజలు ఈ రోడ్డు మీద ప్రయాణం అంటే బెంబే లెత్తిపోతున్నారు. రోడ్డు ని ఆనుకొని ఉన్న గ్రామాల్లో రాత్రి వేళల్లో లారీలు వలన పెద్ద పెద్ద గోతిలో పడి సౌండ్ తో ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి.రోడ్డు మొత్తం పాడై పోవడం వలన వాహనదారులు ఆద మరిచి ప్రయాణం చేస్తే ప్రమాదాలకు గురవుతున్నారు.

కాబట్టి అధికార పార్టీ నాయ కులు మరియు అధి కారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించేవల సిందిగా మనవి.

### పెన్షన్‌దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో

## వైయస్.జగన్మోహన్ రెడ్డి విఫలం

### బీజేపీ జెడ్పిటీసి అభ్యర్థి శెట్టి రాజు

అనంతగిరి : సామాజిక భరోసా పెన్షన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తీవ్ర అన్యాయం జరుగుతుంది.గత నెల ఆగస్టులో ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ అన్నారు. ఈ నెల సెప్టెంబర్ లో ఏ నెల పెన్షన్ ఆ నెలలో మాత్రమే తీసుకోవాలని నిర్ణయంతో లక్షలాది మందికి పెన్షన్లు దూరం చేస్తున్నారు. ఇంట్లో భర్తను కోల్పోయి వితంతువు గా ఉన్న మహిళ,వృద్ధాశ్రమం లో ఉన్న తల్లిదండ్రులు అత్తమామలు ఉంటే ఎవరో ఒకరికి పెన్షన్ అనడం ఎంతటి దుర్మార్గమో ఆలోచించండి. ఇప్పుడు ఈ నెల పెన్షన్ అన్లైన్ లోనే అనే నిర్ణయం తో వైద్యం కోసం ఆసుపత్రిలో ఉండి కూలి పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, విద్యా,ఉద్యోగాల కోసం పట్టణాలకు నగరాలకు వెళ్ళిన పిల్లలకు చూడడానికి వెళ్లిన వారు గత నెలలో పెన్షన్ అందుకొని వారికి పెన్షన్ అందించడం జరిగింది. కొన్ని సార్లు స్థానిక వీఆర్వో గ్రామ కార్యదర్శులు అనుమతితో మూడు నెలలు పెన్షన్ కూడా ఒకేసారి ఇవ్వడం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. కానీ నేడు పెన్షన్ ఇచ్చే సభ్యుడు ఇంట్లో ఉండాల్సిందే అన్న నిర్ణయంతో వ్యవసాయ కూలీలు,ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో ఉన్న వారికి పెన్షన్ దూరం చేయడం దుర్మార్గం కదా... ఒక ఇంట్లో ఒకరికే పెన్షన్ ఏ నెల పెన్షన్ ఆ నెల అనే నిర్ణయం పై ప్రభుత్వం పునః సమీక్ష చేయాలి.మరోవైపు ప్రతి అవ్వా తాతకు 3000 పెన్షన్ ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడిచింది.ప్రతియేటా 250 చొప్పున పెంచుతానని చెప్పిన ముఖ్యమంత్రి మూడో సంవత్సరం వచ్చినప్పటికీ ఇంకా పెన్షన్ పెంచలేదు. రెండో ఏడాది 2500 రూపాయలు, ఈ సంవత్సరం జూలై నుంచి రూ,2750,చొప్పున పెన్షన్ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇంకా 2250 రూపాయలే అందిస్తున్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 5000 రూపాయలు చేస్తానన్న హామీలు కూడా వెంటనే అమలు చేయాలి. పెన్షన్ పొందుతున్న వృద్ధుల్ని

మోసం చేసినందుకు ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి.లేకుంటే పెన్షనర్లు తరపున రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేస్తామని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మరియు జెడ్పిటిసి అభ్యర్థి శెట్టి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఆదివాసేతరులకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టి

# ఆదివాసి హక్కులకు భంగం కలిగించవద్దు

### ఆదివాసి జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్



పాడేరు : షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసేతరులకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టి ఆదివాసి హక్కులకు భంగం కలిగించవద్దని ఆదివాసి జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్ చేస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఏ విధమైన హక్కులు లేని వలస ఆదివాసేతరులకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తమ స్వార్ధ రాజకీయాలకోసం పదవులు కట్టబెట్టి అమ్ముడు పోయే రాజకీయాలు చేయడం తగదని హెచ్చరించారు. శాసనసభ ఎన్నికల్లో భాగ్య లక్ష్మి కి ఒక్క ఓటు కూడా వేయని నాన్ ట్రైబల్స్ కు తన నియోజకవర్గంలో గౌరవప్రదమైన పదవులు కట్టబెట్టి ఆదివాసిల ఆదివాసుల ఆత్మగౌరవానికి కించపరుస్తూన్నరన్నారు. రాత్రి పగలు కష్టపడి ఆమెను ఎమ్మెల్యే గెలిపించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆదివాసులు తమకు దక్కవాలసిన పదవులను నాన్ ట్రైబల్స్ కు అమ్ముకుంటే ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నిస్తున్నారు. విచ్చలవిడిగా పెరిగిపోతున్న ఆదివాసేతరుల అక్రమ వలసలు, అక్రమ కట్టడాలను ఆదివాసి జేఏసి అడ్డుకుంటే అడ్డం పడుతున్న ఆ పార్టీ సర్పంచులు ఎంపిటీసీలు చోటామోటా నాయకులు రాజ్యాంగ విరుద్ధంగా పదవులు అమ్ముకుంటే ఎందుకు మాట్లాడారు. గొలుగొండ మండలం నుండి ఉద్యోగరీత్యా ఏజెన్సీకి వచ్చిన చిటికెల సత్యవతినీ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా, బతుకు తెరువు కోసం ఈ ప్రాంతానికి వలస వచ్చిన షేక్ మీరా (కాంట్రాక్ట్ ఉద్యోగి) లను అమ్ముకోవడం సిగ్గుచేటు. మన రాజ్యాంగపు హక్కులు తాకట్టు పెట్టిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తక్షణమే రాజీనామా చేయాలి. లేదా నాన్ ట్రైబల్స్ కు కట్టబెట్టిన పదవులను తిరిగి ఆదివాసు లకు ఇవ్వాలి. ఇటువంటి స్వార్ధపరులు ఇంకా రాజకీయాల్లో కొనసాగితే మన జాతికే ప్రమాదకరమని ఈ అంశాన్ని ఆదివాసీలు గుర్తించాలని కోరు చున్నాము. ఆంధ్రప్రదేశ్ జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, జేఏసీ ముఖ్య సలహాదారులు సోనాయి గంగరాజు, జేఏసీ కో కన్వీనర్స్ బుడిదే సుమన్, కిషోర్ కిరసని, బుడిదే మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సిబ్బంది తో ఆరోగ్యం పై జరిగిన సమీక్షా సమావేశం



పాడేరు : విశాఖపట్నంలో, గౌరవ కలెక్టర్ మల్లికార్జున యాదవ్ అధ్యక్షతన, గౌరవ ఉప ముఖ్యమంత్రిమరియు ఆరోగ్య శాఖ మంత్రివర్యులు కాళీకృష్ణ శ్రీనివాస్ మరియు గౌరవ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కురసాల కన్నబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మరియు గౌరవ పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ సమక్షంలో, ప్రభుత్వ సిబ్బంది తో ఆరోగ్యం పై జరిగిన సమీక్ష సమావేశంలో గౌరవ పాడేరు శాసనసభ్యులు కొట్ట గుళ్ళి భాగ్యలక్ష్మి గారు పాల్గొనివిశాఖ మన్యంలో మంజూరు కాబడిన బ్లడ్ బ్యాంక్ పనిచేయు నిమిత్తం సిబ్బందిని నియమించ వలసిందిగా, గ్రామ పంచాయతీ కొక, ఒక రక్షిత త్రాగు నీటి ప్లాంట్ ను ఏర్పాటు చేయవలసిందిగా, పాడేరు జిల్లా ఆసుపత్రికి వైద్యులను మత్తు వైద్యులు, ఆర్తో పిడిషన్లను నియమించ వలసినగా, ఘాటి రోడ్డులో రోడ్లకు చివర నరేడియం స్టిక్కర్లను అతికింప చేయవలసిందిగా మరియు పారిశుధ్యంపై విస్తృతంగా అవగాహన కల్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు శ్రీ డాక్టర్ తమర్భ నర్సింగరావు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన భీమిలి జోనల్ కార్యాలయం : ఏఇ శంకర్



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ 2వ వార్డు సంగివలస దివిస్ పార్క్ ని ఆనుకొని ఉన్న డ్రైనేజీ వర్షాలకు పూర్తిగా నిండిపోవడం ఇటీవలే గమనించిన 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి భీమిలి జోన్ ఎఇ శంకర్ కు ఈ విషయం చెప్పారు. దానితో ఆయన మంగళ వారం పరిశీలించడానికి వచ్చారు.ఈ సందర్భంగా టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు చోడిపిల్లి సాయి జయశంకర్ చెరువు ఇన్ లెట్ వద్ద ఉన్న పైపులు తొలగించి ఓపెన్ బ్రిడ్జ్ నిర్మించాలని, ఔట్లెట్ వద్ద మురుగు నీరు పోయేందుకు కల్వర్టు ఎత్తు తగ్గించాలని తెలిపారు. ఈ సందర్భంగా గాడు చిన్నికుమారిలక్ష్మి మాట్లాడుతూ డిపిఆర్ తయారుచేసి విశాఖ నగర కమీషనర్ సృజన దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, ఊళ్ళ దుర్గా రావు, జోగ సన్యాసి రావు, సబ్బి రామునాయుడు, సబ్బి శ్రీను, ఇంటి శంకర్, గొంప రమేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విఓఏ ల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి



సబ్బవరం : విఓఏ బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఆఫీసు దరి మంగళవారం నిరసనలు తెలిపారు 9 నెలలుగా విఓఏ ల బకాయి జీతాలు టెక్నికల్ ప్రాబ్లెమ్ వలన జీతాలు చెల్లించడం లేదు అని అనడం సరికాదని యానిమేటర్స్ ఆరోపించారు. విఓఏలకు 3 సంవత్సరముల కాల పరిమితి విధిస్తూ ప్రభుత్వం సర్క్యులర్ చేయడం సరైనది కాదన్నారు అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నప్పటికీ విఓఏ ఉపాధికి నష్టం జరిగి వారి కుటుంబాలు రోడ్డున పడతారు ఉపాధి దెబ్బ తీసే విధంగా కాలపరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలని కోరారు టెక్నికల్ ప్రాబ్లెమ్ వలన రాష్ట్రంలో 1500 మందికి 9 నెలలుగా బకాయిలు ఉన్నాయని వెంటనే చెల్లించాలని కోరారు విఓఏ ల డిమాండ్లు 1.కాలపరిమితి సర్క్యులర్ రద్దు చెయ్యాలి ఉద్యోగులకు భద్రత కల్పించాలి ఫ్రీజ్ చేసిన విఓఏలను పునరుద్ధరించాలి వేతనాలు ఇవ్వాలి గ్రేడింగ్ వేర్జ్ పేరుతో వేతనాల కోత,వేధింపులు తొలగింపులు ఆపాలి సంకేతిక లోపాలను సరి చేయాలి గ్రామ సంఘం నుంచి చెల్లించాల్సిన 2000 చెల్లింపులు జరిగేలా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జి.వరలక్ష్మి, డి.దేవీ, వి.అక్కమ్మ, జె.జయలక్ష్మి, జి.మణి,ఎ.అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలంటూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన

*- జీతాలు లేక అప్పుల పాలవుతున్న కార్మికులు - వడ్డీ భారం తో సతమతం*

*- తక్షణం జీతాలు చెల్లించాలి - షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ నాయకులు - శరగడం రామునాయుడు*





చోడవరం : గోవాడ షుగర్ ఫ్యాక్టరీ లో పనిచేస్తున్న కార్మికుల జీతాలకు నెలల తరబడి బకాయిలు ఉండడంతో కార్మికులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్( గుర్తింపు) యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు మాట్లాడుతూ నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు అప్పల పాలవుతున్నారని, యాజమాన్యం పెండింగ్ జీతం పూర్తిగా ఇవ్వకుండా అరకొర ఇవ్వడంతో, తీసుకొన్న అప్పుకు వడ్డీలకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణం స్పందించి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రాయి సూరిబాబు, యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మతాల మధ్య చిచ్చు పెట్టడమే జగన్‌రెడ్డి ప్రధాన లక్ష్యం

**- సభలు సమావేశాలకు వర్తించని కరోనా నిబంధనలు వినాయక చవితికి వర్తిస్తుందా...? - మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**



పాడేరు : మతాల మధ్య చిచ్చు పెట్టడమే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రధాన ధ్యేయంగా ఎన్నుకున్నారని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక కుమ్మరి పుట్టు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవడం సంస్కృతి సంప్రదాయాలుగా వస్తుందని, దేశ వ్యాప్తంగా వినాయక ఉత్సవాలు జరుపుతుంటే ఆంధ్ర ప్రదేశ్లో మాత్రమే నిషేధించడం దూర దేశపూరిత మైనని, నూటికి నూరుపాళ్లు నిజమేనని ఆమె అన్నారు. ఎందుకు ఈ హిందూ మత సంప్రదాయ విరుద్ధ చర్యకు ఆదేశాలు ఇచ్చారని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీ ఏకపక్ష నిర్ణయాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆమె మండిపడ్డారు. వైఎస్ఆర్ వర్ధంతి, సభలు, ఇడుపులపాయలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్లో ప్రారంభించ వద్దని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ,మేధావులు, మీడియా చర్చలలో విజ్ఞప్తి చేసినా అవి పక్కనపెట్టి పాఠశాలలను ప్రారంభించారాని, అలాగే కరోనా మొదటి దశలోనే మద్యం షాపును ప్రారంభించారని, నేటి వరకు రాష్ట్రంలో ఏరులై పారుతుందన్నారు. మద్యం షాపుల వద్ద పెద్ద ఎత్తున జనం గుమిగూడి కొనుగోలు చేస్తున్న పట్టించుకోవడం లేదు, సినిమా హాల్లో ప్రజా రవాణా యధావిధిగా సాగుతున్న వీటన్నిటికీ లేని ఆంక్షలు కేవలం వినాయక ఉత్సవాలకు మాత్రమే ఎందుకు పెట్టారని ఆమె మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల లో నిరసన వ్యక్తమవుతున్నదని, పన్నుల పెరుగుదల మద్యం, ఇసుక రేట్లు,పెరుగుదల రోడ్లు, మహిళలపై అత్యాచారాలు, రీ నోటిఫికేషన్, సిపిఎస్, పిఆర్సి సి ,మైనింగ్ దోపిడి, కుంభకోణాల పై జరుగుతున్న చర్చలు నిరసనలను పక్క దారి పట్టించేందుకే వినాయక ఉత్సవాలను రద్దు చేశారన్నారు. మత కుల ప్రాంతీయతత్వం రెచ్చగొడు తున్నారని ఆమె మండపడ్డారు. దొంగే దొంగ దొంగ అన్నట్టు మీ మత తత్వాన్ని తెలుగుదేశాన్ని అంటగట్టే కుట్ర చేస్తు న్నారని ఆమె ధ్వజమెత్తారు. జాతీయ ఉద్యమంలొనే వినాయక ఉత్సవాల్లో మతాలకతీ తంగా అన్ని మతాలవారు పాల్గొన్నారని కాబట్టి మీ స్వార్థ రాజకీయా ప్రయోజనాలు పక్కన పెట్టి ఈ ఉత్సవాలను అనుమతి ఇవ్వకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు. ప్రజా ఆకాంక్షల మేరకు ఈ నెల పదో తారీఖున మా నియోజక వర్గంలో వినాయక చవితి ఉత్సవాలు కోవిడ్ నిబంధ నలు పాటిస్తూ జరిపి తీరు తామన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కోడా వెంకట సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# సత్య దేవుని దర్శించుకున్న యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస ప్రసాద్, ఏజీఎం చిన్నారావు



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శనం చేసుకున్న యూనియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్ వారిని ముందుగా ఆలయ సూపర్ డెంట్ పర్వత నరేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ గోవింద్, పెద్దింటి తలుపులయ్య మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారి దర్శనం చేసుకొన్న తర్వాత వేద పండితులతో వేద ఆశీర్వచనం గావించి శ్రీ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో...

అన్నవరం యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శివరామకృష్ణయ్య, సబ్ మేనేజర్ ఈశ్వరరావు,గుల్ల దాసు, బండారు కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అన్నంరెడ్డి శిరషకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పైల శ్రీనువాస్



పరవాడ : పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సతీమణి అన్నంరెడ్డి శిరీష జన్మదిన సందర్భంగా రాంపురం స్వగృహం నందు జరిగిన జన్మదిన వేడుకలలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింత కాయల సుజాత ముత్యాలు, తిక్కవాని పాలెం సర్పంచ్ చేపల మసేను, పరవాడ మండల వ్యవసాయ కమిటీ ఛైర్మన్ కోన రామారావు, రావాడ ఎం.పి. టి.సి అభ్యర్థి బంధం నాగేశ్వరరావు, బొద్దపు చిన్నారావు, బూగిడి గోవింద తదితరులు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరము పైల శ్రీనువాస్ మాటాడుతూ అమె ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలి అని రానున్న రోజుల్లో మరిన్నీ పదవులు పొందాలి అని అకాక్షించారు.

# స్పందన ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి



కంచరపాలెం : సచివాలయాలకు వస్తున్న స్పందన ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని ఆయా పీర్యాదులు సంబంధిత కార్యాలయాలకు పంపించాలని జీవీఎంసీ జోన్ - 5 కమిషనర్ మల్లయ్య నాయుడు పేర్కొన్నారు.

ఈమేరకు జీవీఎంసీ 53 వ వార్డు పరిధి నరేంద్ర నగర్ వద్ద నున్న 296 సచివాలయాన్ని అలాగే 47 వ వార్డు పరిధి తాటిచెట్లపాలెం కూడలి సంజీవయ్య కోలని వద్ద నున్న 260 సచివాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలించారు. సచివాలయాల్లో అందుతున్న సేవలను నేరుగా లబ్ది దారులకు ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. అలాగే సచి వాలయం ద్వార ప్రభుత్వం అందుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసే విదంగా నోటిస్ బోర్డులో ప్రదర్శించాలని సూచించారు. అదే విదంగా ప్రతి సచివాలయం పరిధి లో ఉన్న ప్రజల పూర్తి వివరాలు ఆయా సచివాలయ రికార్డులలో పొందుపరచాలని తెలిపారు.

# ఆశా వర్కర్లకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలి

## అనంతగిరి జెడ్పీటీసీ అభ్యర్థి దీసరి గంగరాజు



అనంతగిరి : ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు మేరకు అనంతగిరి మండలం అనంతగిరి పి.హెచ్.సి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి దీసరి.గంగరాజు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పి.హెచ్ .సి.ల్లో అన్ని గ్రామాల్లో పని చేస్తున్న ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలని మరియు కరోనాతో మరణించిన ఆశా కార్యకర్తలకు కుటుంబాలను ఆదుకోవాలని ఆశ కార్యకర్తలను సచివాలయంలో బదలాయింపు ఆపాలని, పది వేల జీతం ఒకేసారి ఇవ్వాలని,సిహెచ్ డబ్ల్యు లను, ఆశా వర్కర్లుగా ప్రొమోట్ చెయలని , కార్యకర్తలు కుటుంబాలకు కరోనాతో మరణించిన వారి కుటుంబాలకు భద్రత కల్పించాలి, రక్షణ పరికరాలు ఇవ్వాలని,డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేశ్వరి.బంగారమ్మ సుందరి.లక్ష్మీ సింహాచలం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో నీరు చేరకుండా చర్యలు చేపట్టాలి

## జెసి కీర్తి చేకూరి ఆదేశం



కాకినాడ : జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మాతాశిశు విభాగం,ఓపీ బ్లాక్, మెడికల్, సర్జికల్ స్టోర్,ఇతర వార్డులలో వర్షపునీరు చేరడంతో మంగళవారం ఉదయం ఆసుపత్రిలో పలు వార్డులను జాయింట్ కలెక్టర్(అభివృద్ధి) కీర్తి చేకూరి,మున్సిపల్ కమిషనర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి సందర్శించి,వర్షపు నీరు వార్డులోకి చేరడానికి గల కారణాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో అత్యధిక వర్షం సోమవారం నాడు తక్కువ సమయంలోనే కురవడంతో ఆసుపత్రిలో కొన్ని వార్డులలో నీరు చేరిందన్నారు. వెంటనే అధికారులు అప్రమత్తం చేసి క్లీనింగ్ చేయడంతో పాటు నీటి ప్రవాహం లోపలకి రాకుండా బ్లాకులు మూసివేయడం జరిగిందన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకుని ఎమ్ఎస్ఐడీసీ,మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది ఆసుపత్రిలో నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలం సీజన్‌లో ఇటువంటి సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వెంటనే పనులు ప్రారంభించాలని జేసీ అధికారులకు సూచించారు.కాకినాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో డ్రైనేజిలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు కంటే ఆస్పత్రిలోని కొన్ని వార్డులులో లెవలింగ్లో ఉండవాళ్ళ వర్షపు నీరు లోపలికి చేరుతుందన్నారు.

ఆస్పత్రిలోకి వర్షపు నీరు చేరకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి,రెండు మూడు రోజుల్లో ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.దీనికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఇంజనీరింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

ఈ పర్యటనలో జేసీ వెంటఆర్ఎమ్వో డా.గిరిధర్, మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ రాజు,ఈఈ సత్య కుమారి,ఎమ్ఎస్ఐడీసీ ఈఈ రామరాజు,మెడికల్ స్టోర్ ఇంచార్జ్ పసుపులేటి శ్రీనివాసులు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక స్వాధీనం

విశాఖపట్నం : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అదుపులోకి తీసుకొని కంచరపాలెం పోలీసులకు అప్పగించారు. మురళీనగర్ పట్టాభిరెడ్డితోట ప్రాంతానికి చెందిన బొడ్డేపల్లి రమేష్ ఆదివారం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా లారీలో తరలిస్తున్నాడు. కంచరపాలెం ఊర్వశికూడలి బస్‌స్టాప్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ పట్టుకున్నారు. రమేష్‌ను అదుపులోకి తీసుకొని కంచరపాలెం పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా 3 టన్నుల ఇసుకతో ఉన్న వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. సీఐ కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నగరంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యాపారులు, ఇసుక స్టాక్ పాయింట్లపై దాడులు నిర్వహిస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు.

# గిరిజన సంస్కృతి సంప్రదాయాలు

# సనాతన ధర్మాన్ని బ్రతికిస్తున్నాయి : కార్యదర్శి త్రినాథ్



పాడేరు : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని కాపాడడంలో గిరిజన ప్రాంతాల్లో ప్రజలు అవలంబిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి పాకాల త్రినాద్ అన్నారు. పాడేరు సమీపంలో వన్తాడపల్లి, బి. వి.కే హాస్టల్లో తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల గిరిజన మండలాలలో గల ధర్మ ప్రచారకుల కు, మరో 13 జిల్లాల సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ లకు, ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు ప్రారంభించిన మొదటి రోజు శిక్షణ తరగతులు లో పాల్గొని, త్రినాధ్ మాట్లాడుతూ సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా గత ఆరు సంవత్సరాల నుండి ప్రతి మండలంలో ధర్మ ప్రచారకులు ద్వారా ఆయా గ్రామాల్లో గల దేవాలయ కేంద్రంగా వారం వారం భజనలు, సామూహిక హారతులు, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే ధర్మ ప్రచారం ద్వారా ప్రజల్లో ధర్మంపై మంచి చైతన్యం తీసుకు రావడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలు వేయడంతో, వారే స్వచ్ఛందంగా గ్రామాల్లో కార్యక్రమ నిర్వహణలో పాలుపంచు కుంటున్నారు అన్నారు. దేవాలయాలు లేని చోట టీటీడీ సహకారంతో 500 దేవాలయాలు నిర్మించి, అదే కులస్తులకు అర్చక శిక్షణ టీటీడీ ద్వారా ఇప్పించి, గ్రామస్తు లే దేవాదాయ నిర్వహించే విధంగా మార్పు తీసుకు రావడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నన్నయ యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు మాట్లాడుతూ, సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో ధర్మంపై ప్రజలు చైతన్యవంతంగా తయారవుతున్నార నీ దేవాలయాల్లో గత వైభవం కనిపిస్తుందని బాల వికాస కేంద్రాలు ద్వారా విద్యార్థుల్లో సంస్కారవంతమైన విలువలు పెరుగు తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఇందిరా దేవి, రాష్ట్ర ధర్మ ప్రచారక్ ముద్దు సాయిరాం, మూడు రాష్ట్రాల ధర్మ జాగరణ ప్రముఖు అమర లింగన్న, ప్రాంత కళాశాల విద్యార్థుల ప్రముఖ జనార్ధన్, సహ ప్రాంత ధర్మ జాగరణ ప్రముఖు కొండ రెడ్డి ,రాష్ట్ర శిక్షణ ప్రముఖ జగన్నాథం, రాయలసీమ జోన్ల ధర్మ ప్రచారక్ ఈశ్వర్ రెడ్డి, ఉత్తర ఆంధ్ర ప్రచారక్ గంగాధర్, పాడేరు డివిజన్ కన్వీనర్ గణేష్ రాజు, కో కన్వీనర్ దారకొండ, డివిజన్ ధర్మప్రచార సహదేవ్, కార్యాలయ ప్రముఖ శ్రీమతి ఝాన్సీ శంకర్, ధర్మ ప్రచారకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.05 కోట్ల గంజాయి పట్టివేత

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం సరిహద్దులో సోమవారం బొగ్గుల వ్యాన్‌లో 210 మూటల్లో 1,050 కేజీల గంజాయి పట్టుబడింది. ఎస్పీ అమిత్‌బర్దార్ తెలిపిన వివరాల ప్రకారం.. పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో రూ.1.05 కోట్ల విలువైన గంజాయి మూటలు లభ్యమయ్యాయి. విశాఖ నుంచి బిహార్‌లోని రాంచీకి బొగ్గు తీసుకెళ్తున్నట్లు డ్రైవర్ చెప్పడంతో అనుమానించిన సీఐ వినోద్‌బాబు, ఎస్సై పరిశీలించగా అడుగున గంజాయి వెలుగు చూసింది.

లారీని సీజ్ చేసి నలుగుర్ని అరెస్టు చేయగా, ముగ్గురు పరారయ్యారన్నారు. విశాఖ మన్యం నుంచి గంజాయిని పెందుర్తి, ఆనందపురం కూడలికి చేర్చి, అక్కడి నుంచి లారీల్లో తరలిస్తున్నారని పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## కాట్రేనికోనలో తాపీమేస్త్రిల సంఘం ధర్నా



కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలోని సీఐటీయు అద్వ్యరం భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరం చెయ్యాలి అంటూ రాష్ట్రవ్యాప్తంగా దసలువరి నిరసన పిలుపు మేరకు ఈరోజు కాట్రేనికోనమండలం కాట్రేని కోన సచివాలయం వద్ద విఘ్నేశ్వతాపీ మేస్త్రి సంఘం కార్మికులు ధర్నా చేసి సచివాలయం కార్య దర్శి జెవివి సత్యనారాయణ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్ ,విఘ్నేశ్వతాపీ యూనియన్ గౌర అధ్యక్షుడు బడుగు బిమేశ్వరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరాగానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పథకాలు నిలుపుల చేస్తూ 1214 ఉత్తర్యులు విడుదల చేసారని, గత రెండేళ్ల నుండి సహజ, ప్రమాద మరణాలకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల కుటుంబాలు పరిహారాలు కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. తక్షణమే జిల్లాకి పెండింగ్ పెట్టిన 5 కోట్ల పరిహారాలను కార్మికుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాలు, అమ్మకం ప్రేవేటు కంపెనీకి కేటాయించడంతో స్టాక్ పాయింట్ వద్ద కూడా ప్రభుత్వ ధరలకంటే అదనంగా యూనిట్ కి 4 వేలు వసూలు చేస్తుండటం వల్ల ఇసుక ఖరీదుగా మారిపోయిందని, దీంతో స్థోమత కలిగినవాళ్లే నిర్మా ణాలు చేపట్టడంతో భవన నిర్మాణ కార్మికులకు ఉపాదిలేకుండా పోయిందన్నారు. కరోనా లాక్ డౌన్ వల్ల ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సహ కారం అందిస్తామని వివ రాలు కార్మిక శాఖ ద్వారా సేకరించి నేటికి 15 నెలలు గడుస్తూన్నా ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదని, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధు లను కార్మికు లకు ఖర్చుపెట్టమని చెప్పినా కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చేతులు రావడం లేదని విమర్శిం చారు.

సంక్షేమ బోర్డులో 2 వేల కోట్లు మిగులు నిధులు ఉన్నాకుడా కార్మి కులకు ఆర్థిక సహకారం, పెండింగ్ పరిహారాలు, సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అమలు చేయకుండా భవన నిర్మాణ కార్మికుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ శ్రమ పోర్టల్ ద్వారా అసంఘటిత కార్మికుల వివరాలు నమోదు మొదలైందని, అయితే నమోదు అయిన కార్మికులకు జాతీయ విపత్తు నిధులనుంది ఎంత మొత్తం ఆర్థిక సహకారం అందిస్తారో, ఏ సంక్షేమ పథకాలు అమలు చేస్తారో, ఎప్పుడు చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనాతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, ఇసుక ధర తగ్గించా లని డిమాండ్ చేశారు. దొంతుకుర్రు సచివాలయంలో కార్య దర్శి శ్రీనివాస్‌కి, పల్గంకుర్రు సచివాలయంలో కార్య దర్శి గారికి అపరిదిలో ఉన్న భావన నిర్మాణ కార్మికులు వినతి పాత్రలు సమర్పించారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పెట్టా సత్యనారాయణ, కార్య దర్శి చంద్ర శేఖర్,అడబాల గణేష్, నల్లవరపు దుర్గాప్రసాద్, సత్యాల రాజేష్, దోనిపాటి వెంక టేశ్వర రావు, శ్రీనివాస్, సుబ్రహ్మ ణ్యం, పల్లంకుర్రుభావన నిర్మాణ కార్మి కుల సంఘం అధ్యక్షుడు తానింకి నందేశ్వరరావు, కార్యదర్శి విపర్తి మోహన్ రావు, శ్రీలం నాగేశ్వరరావు, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగులు పెన్షనర్స్ నిరసన



కాకినాడ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు కాకినాడ డివిజన్ కార్యదర్శి ఎస్‌విఎస్‌ఎస్.సాయిరాం ఆధ్వర్యంలో కాకినాడ ప్రధాన తపాలా కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కోవిడ్ కాలంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని, యూనియన్‌లపై దాడులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను,హెచ్‌ఎస్‌జి-1హెచ్‌ఎస్‌జి-2 పోస్టులకు నిబంధనలు సడలించి వెంటనే భర్తీ చేయాలన్నారు. బకాయి పడ్డ కరువు భత్యం ఏరియర్స్‌ను వెంటనే మంజూరు చేయాలి వంటి 18 డిమాండ్‌ల కొరకు దేశ వ్యాప్తంగా ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుఇగిందన్నారు. ఈ కార్యక్రమంలోపి.-4 డివిజనల్ సెక్రటరీ కా॥ కె.శ్రీనివాసరావు సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కా॥.కె.ప్రసాదరావు,కా॥ఆర్‌వివిఎస్ మూర్తి, కా॥ఎస్‌ఎస్‌ఎఎన్‌వివి అన్నపూర్ణేశ్వరరావు, కా॥కెవివిఎస్‌ఎం. కుమార్, పెన్షనర్స్ డివిజనల్ కార్యదర్శి కా॥ తురగా సూర్యారావు, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్ష ఏర్పాట్లలో పక్కాగా ఉండాలి

*- ఇంటర్ పరీక్షలు సెప్టెంబర్ 15 నుండి 23 వరకు : డిఆర్ఓ దయానిధి*



శ్రీకాకుళం : ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డు జారీ చేసిన టైంటేబుల్ ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు సెప్టెంబర్ 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 23వ తేదీ వరకు ఉంటాయని తెలిపారు.

సమయం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం గం. 2.30 నిమి.ల నుండి సాయంత్రం గం. 5.30 ని.ల వరకు ఉంటుందని వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రైవేటు కళాశాలలో విద్యుత్ అంతరాయం లేకుండా ముందుగానే చూసుకోవాలని ఆదేశించారు. పోలీసు బందోబస్తు కోసం పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష పత్రాలు తరలింపు పై ఆర్ ఐ ఓ తో చర్చించారు. ఆర్ ఐఓ ఎస్ తవిటినాయుడు మాట్లాడుతూ జిల్లాలో 113 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష పత్రాలు తరలింపునకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షలకు హాజరౌతారని విద్యార్థులు రవాణాకు అంతరాయం లేకుండా ఆర్.టిసి బస్సులు సరిపడినన్ని నడపాలని తెలిపారు. కోవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలన్నారు. డివిఇఓ కె. ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన కోరారు. అధికారులంతా సహాయ సహకారాలు అందించాలన్నారు.

ఈ సమావేశంలో హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు చలమయ్య, ప్రకాశరావు, ఆర్టీసీ పిఆర్ఓ డిఎల్ ప్రసాదరావు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమ కాటుతో డెంగ్యూ




కాకినాడ రూరల్ : దోమకాటు వలన వచ్చే తీవ్రమైన వ్యాధులలో డెంగ్యూ ఒకటని ఈ వ్యాధి సోకితే అశ్రద్ధ చేయకుండా వెంటనే రోగిని ఆస్పత్రిలో చేర్చాలని డాక్టర్ సువర్ణ రాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.జ్వరం, ఎముకల నొప్పులు, కళ్ల నుంచి నీరు కారడం,ఆకలి లేకపోవడం,శరీరంపై దద్దుర్లు ,పొక్కులు రావడం,ముక్కులో నుంచి రక్తం పడటం, విపరీతమైన తలనొప్పి, రక్త విరేచనాలు, డెంగ్యూ వ్యాధి లక్షణాలు అన్నారు. దీని నివారణకు గాను పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి అన్నారు. దోమలు కుట్ట కుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సువర్ణ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్,సత్యనారాయణ రాజు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# సరుకుల రవాణా లో పలు మైలురాళ్లను చేరుకున్న 'గంగవరం పోర్ట్'

## - అత్యున్నత పనితీరు, సమర్థత, నూతన ప్రమాణాలతో ముందుకు సాగుతున్న వైనం



గాజువాక : అత్యంత లోతైన అత్యంత అధునాతనమైన నౌకాశ్రయంగా దేశంలో ఖ్యాతి గడించిన గంగవరం పోర్ట్ నేడు పలు సరుకులను రవాణా చేయడం పరంగా నూతన రికార్డులను సృష్టించింది. ఈ నౌకాశ్రయంలోని అత్యాధునిక మౌలిక వసతులను నిదర్శనంగా ఈ ప్రదర్శన నిలుస్తుంది. అత్యంత లోతుగా ఉండే, బహుళ ప్రయోజనాల కార్గో బెర్త్ లు అత్యంత వేగంగా నౌకలు కదిలేందుకు అవసరమైన సదుపాయాలను అందిస్తుంది. ఈ పోర్ట్ లో విస్తృత శ్రేణిలో స్టోరేజీ సదుపాలతో పాటు అత్యాధునిక సరుకు నిర్వహణ వ్యవస్థలు ఉన్నాయి. ఇవి వేగవంతంగా సరుకును ఎగుమతి, దిగుమతి చేయడంలో తోడ్పడతాయి. గంగవరం పోర్ట్ చేరుకున్న మైలురాళ్లు: అత్యధిక ఎరువుల డిశ్చార్జ్ : గంగవరం పోర్ట్ కేవలం 24 గంటలలో 26885 మెట్రిక్ టన్నుల ఎరువులను ఎంహెచ్ సీ (మొబైల్ హార్బర్ క్రేన్స్) వినియోగించి విడుదల చేసింది. గతంలో 24 గంటలలో 16,690 మెట్రిక్ టన్నుల సరుకును డిశ్చార్జ్ చేసిన రికార్డును అధిగమించింది. అత్యధిక మొత్తంలో యూరియా డిశ్చార్జ్ : ఎంవీ కెమ్యాక్స్ ఎంపరర్ నౌక 64,575 మెట్రిక్ టన్నుల యూరియాను గంగవరం పోర్ట్ వద్ద %వీ/o% ఐపీఎల్ కోసం తీసుకువచ్చి లంగరు వేసింది.

గంగవరంపోర్ట్ లిమిటెడ్ చరిత్రలో అత్యంత వేగంగా యూరియాను దిగుమతి చేసిన చరిత్రను ఇది లిఖించింది. ఈ కార్గోను అందుకున్న మిస్ ఐపీఎల్ తమ కృతజ్ఞతలను గంగవరం పోర్ట్ కు తెలుపడమే కాదు ఈ మైలురాయిని చేరుకోవడంలో సహాయపడిన పోర్ట్ మేనేజ్ మెంట్ సిబ్బందిని ప్రశంసించారు.

దుక్క ఇనుము ఎగుమతి ? గంగవరం పోర్ట్ లిమిటెడ్ (జీపీఎల్) మరో మైలురాయిని దుక్క ఇనుము

ఎగుమతి పరంగా నమోదు చేసింది. సెప్టెంబర్ 01,2021 వ తేదీన 24 గంటలలో 7వ నెంబర్ బెర్త్ ద్వారా వెస్సల్ స్ట్రీకన్స్ వినియోగించి 23,500 మెట్రిక్ టన్నుల దుక్క ఇనుమును లోడింగ్ చేయడం ద్వారా అత్యద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. అంతేకాకుండా గతంలో ఉన్న 16,600 మెట్రిక్ టన్నుల రికార్డును సైతం అధిగమించింది. ఎంవీ ఆఫ్రికన్ జకానా నౌక 44వేల టన్నుల దుక్క ఇనుముతో జీపీఎల్ మొబైల్ హార్బర్ స్ట్రీకన్స్ వద్ద లంగరు వేసింది. ఈ నౌక ఆగస్ట్ 30,2021వ తేదీన చేరితే, మొత్తం కార్గోను కేవలం 46 గంటలలో లోడ్ చేశారు. ఈ నూతన లోడింగ్ రికార్డును సెప్టెంబర్ 01,2021 వ తేదీన సాధించారు.

ఇనుపధాతువు గుళికలు లోడింగ్ : ఈ పోర్ట్ మరో మైలురాయిని ఐరన్ ఓర్ గుళికల లోడింగ్ పరంగా నమోదు చేసింది. గంగవరం పోర్ట్ లిమిటెడ్ (జీపీఎల్) వద్ద 46,700 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజనాన్ని బెర్ట్-4 వద్ద 08 సెప్టెంబర్ 2021వ తేదీన షిప్ లోడర్ వినియోగించి 24 గంటలలో లోడ్ చేసింది. తద్వారా గతంలో ఉన్న 41,314 మెట్రిక్ టన్నుల రికార్డును సైతం అధిగమించింది.

ఎంవీ కెఎంహకట 82,500 మెట్రిక్ టన్నుల ముడి ఇనువు పెల్లెట్స్ తో జీపీఎల్ మొబైల్ హార్బర్ క్రేన్స్ వద్ద లంగరు వేసింది. ఈ నౌక సెప్టెంబర్ 03,2021వ తేదీన చేరితే మొత్తం ఇనుమను కేవలం 24గంటలలో ఎగుమతి చేశారు. ఈ లోడింగ్ రికార్డును 04 సెప్టెంబర్ 2021వ తేదీన చేరుకుంది.

అర్‌ఐ ఎన్‌ఎల్ కు అత్యధిక నెలవారీ బొగ్గు బదిలీ.... ఆర్ ఐ ఎన్ ఎల్ కు బొగ్గు బదిలీ చేయడంలో మరో

మైలురాయిని గంగవరం పోర్ట్ చేరుకుంది. గంగవరం పోర్ట్ 6,08,706 మెట్రిక్ టన్నుల బొగ్గు రవాణాను కన్వేయర్ల ద్వారా ఆ ప్లాంట్ కు ఆగస్టు 2021 నెలలో బదిలీ చేసింది. ప్రారంభమైన నాటి నుంచి కార్గో బదిలీ పరంగా ఇది అత్యధికం. గతంలో అంటే ఏప్రిల్ 2021లో 5,87,888 మెట్రిక్ టన్నుల రికార్డును ఇది అధిగమించింది. ఈ మైలురాయిని నిర్వహణ సామర్థ్యం పరంగా చేరుకోవడంతో పాటుగా ఆర్‌ఐఎన్‌ఎల్ జీపీఎల్ బృందాల నడుమ చక్కటి సమన్వయం కారణంగా సాధ్యమైంది. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంపై ఆర్‌ఐఎన్‌ఎల్ మేనేజ్ మెంట్ తమ ధన్యవాదములను జీపీఎల్ మేనేజ్ మెంట్‌కు తెలిపింది. ఈ సందర్భంగా గంగవరం పోర్ట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ జి.జె రావు మాట్లాడుతూ "మా బృందాలు సాధించిన ఈ మైలురాళ్ల పట్ల మేము పూర్తి సంతోషంగా ఉన్నామన్నారు. సరుకు రవాణా పరంగా మేము సాధించిన ఈ మైలురాళ్లు మా అత్యున్నత మౌలిక వసతులు, నిర్వహణ సామర్థ్యంను పునరుద్ఘాటిస్తుంది. గంగవరం పోర్ట్ ఘణనీయమైన రీతిలో ఆర్థిక ప్రయోజనాలను భారతీయ దిగుమతి దారులకు అందిస్తుంది. అది సముద్ర రవాణా చార్జీల తగ్గింపు, అత్యధిక సమర్థవంతమైన నిర్వహణ, అత్యాధునిక మెటీరియల్ హ్యాండ్లింగ్ మరియు ఇవాక్యుయేషన్ సిస్టమ్, అన్ని రకాల కార్గోలనూ నిల్వ చేసే అపారమైన నిల్వ ప్రాంగణాలు, అనుబంధ సదుపాయాలు వేగవంతమైన టర్న్ ఎరౌండ్ సమయం, డెలివరీ దీనికి దోహదపడతాయి. గంగవరం పోర్ట్ వద్ద డీప్ వాటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రయోజనాలు వాణిజ్య సంస్థలకు అందుబాటులో రావడం పట్ల సంతోషంగా ఉన్నాము" అని అన్నారు.

గతంలో గంగవరం పోర్ట్ పలు నిర్వహణ మైలురాళ్లను చేరుకుంది. నేడు భారతీయ నౌకాశ్రయాలలో క్యాప్ సైజ్ వెస్సల్ నిర్వహణ పరంగా ఆర్థిక అంశాలను పునర్నిర్వచిస్తుంది. గత కొన్ని సంవత్సరాల కార్యకలాపాలలో జీపీఎల్ పలు నౌకలను నిర్వహిస్తుంది. వీటి విస్తృత శ్రేణి కార్గో నిర్వహణ సైతం ఉంటుంది.

వీటిలో కోకింగ్, నాన్ కోకింగ్ కోల్, ముడి ఇనుము, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాజెక్ట్ కార్గో, పారిశ్రామిక ముడిపదార్థాలైన అల్యూమినియ, బాక్సైట్ మొదలైనవి ఉన్నాయి అన్నారు. గంగవరం పోర్ట్ గురించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని పారిశ్రామిక నగరం విశాఖపట్నంలో ఉన్నటువంటి, భారతదేశంలో అత్యంత లోతైన, అత్యాధునిక నౌకాశ్రయం గంగవరం పోర్ట్. అన్ని వాతావరణాలు, బహుళ ప్రయోజనాలకు తగినట్లుగా గంగవరం పోర్టు అభివృద్ధి చేయడం జరిగింది. ఇక్కడ నీటి లోతు 21 మీటర్లుగా ఉంటుంది. ఇది అతి లోతుగా ఈ నౌకాశ్రయాన్ని మార్చడంతో పాటుగా పూర్తి పరిమాణం కలిగిన సూపర్ క్యాప్ సైజ్ వెస్సలు సైతం నిర్వహించగలిగిన రీతిలో తీర్చిదిద్దింది.

మారుమూల ప్రాంతాలకు గేట్వే నౌకాశ్రయంగా గంగవరం పోర్ట్ మారింది. భారతదేశపు తూర్పు, పడమర, దక్షిణ, మధ్య ప్రాంతాలలోని ఎనిమిది రాష్ట్రాలకు తగిన సేవలను ఈ నౌకాశ్రయం అందిస్తుంది. సమర్థవంతంగా భారీ వెస్సను నిర్వహించే దీని సామర్థ్యం కారణంగా వాణిజ్య సంస్థలు మరియు నౌకాశ్రయ వినియోగదారులకు గణనీయంగా ఆదా చేస్తుంది.

గంగవరం పోర్ట్ ఇప్పుడు సమర్థవంతమైన కార్గో హ్యాండ్లింగ్ సేవలను వైవిధ్యమైన బల్క్ మరియు బ్రేక్ బల్క్ కార్గో గ్రూప్స్ కు నిర్వహిస్తుంది. నౌకాశ్రయంతో పాటుగా సంబంధిత సదుపాయాలు మరియు మెటీరియల్ హ్యాండ్లింగ్ వ్యవస్థలు ఆసియాలో అత్యాధునికమైనవి.

కాలుష్య నియంత్రణ,భద్రత , నివారణ పరంగా అత్యున్నత ప్రమాణాలను అందుకున్నవి తెలిపారు.



## డిగ్రీ కళాశాలల అధ్యాపకుల బదిలీలకు సీఎం ఆమోదం



అమరావతి: డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సాధారణ బదిలీలకు అవకాశం కల్పించే ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆమోదం తెలిపారు. రెండేళ్ల సర్వీసు పూర్తయిన వారికి బదిలీ అర్హత కల్పించారు. ఐదేళ్ల సర్వీసు ఒకే చోట పూర్తి అయిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. 2023 జూన్ 30 లోపల పదవీ విరమణ పొందే వారికి బదిలీ నుంచి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. డిగ్రీ కళాశాలల లెక్చరర్స్‌కు సాధారణ బదిలీల అవకాశం కల్పించినందుకు సీఎం జగన్‌కు ప్రభుత్వ ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కె. వెంకట్రామిరెడ్డి వెల్లడించారు.

## నమ్మిన వారికి న్యాయం చేయడమే సీఎం జగన్ సిద్ధాంతం

**- పలు కార్పొరేట్ డైరెక్టర్లను అభినందించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్**



సీతమ్మధార : పార్టీకి మొదటి నుంచీ సేవలు అందిస్తున్నవారికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి న్యాయం చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల పలు కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం డైరక్టర్లను నియమించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో డైరక్టర్లుగా పదవులు పొందిన హస్తకళల డైరెక్టర్ పైడి రమణ, అటవీ శాఖ డైరెక్టర్ గుజ్జు వెంకటరెడ్డి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల డైరెక్టర్ బాగాది సన్యాసి రావు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బంక సత్యనారాయణ.. మంత్రిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నమ్మినవారికి న్యాయం చేయడమే సీఎం జగన్ కు తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరక్టర్లను నియమించడం ద్వారా ఆయా శాఖలను సీఎం జగన్ బలోపేతం చేస్తున్నారని అన్నారు. డైరక్టర్లుగా పదవులు పొందిన వారు తమ పదవులకు న్యాయం చేస్తూ కార్పొరేషన్ల అభివృ ద్ధికి తోడ్పడతారనే నమ్మ కుందని అన్నారు.

## దోమల నివారణపై విస్తృతంగా అవగాహన పెంచండి

**జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.సృజన**



విశాఖపట్నం : విశాఖ నగర ప్రజల ఆరోగ్య దృష్ట్యా, జివిఎంసి పరిధిలో దోమల వృద్ధిని అరికట్టు టకు, దోమల నివారణపై విస్తృతంగా అవగాహన ప్రజలలో పెంచాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కోవిడ్-19 వ్యాధి నుండి నగరంలో ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారన్నారు. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా లాంటి వ్యాధులు కూడా ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాకాలపు నీటి నిల్వలలో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులకు కారణమవుతాయన్నారు. వీటిని అరికట్టుటకు నివారణ చర్యలు ఒక్కటే మార్గమని కమిషనర్ తెలిపారు. ఈ విషయమై, ప్రతి రోజు ఇంటింటికి మలేరియా సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్ల సర్వే ద్వారా దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహనపరిచే కార్యక్రమాలను జివిఎంసి చేపడుతునే వుందని అన్నారు.

దోమల నివారణకు జివిఎంసి సిబ్బంది చేస్తున్న సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజలు తమ వంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రతి శుక్రవారం విధిగా ప్రతి ఇంటిలో పాటించాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జివిఎంసి నిత్యం కృషి చేస్తూనేవుందని కమిషనర్ తెలిపారు.

# అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

**- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మంగళవారం 2వ జోన్ పరిధిలోని 9 నుండి 13 వార్డులలో ఇంజినీరింగు అధికారులు, జోనల్ కమిషనర్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలో అమలవుతున్న పనుల వివరాలను అధికారుల నుండి అడిగితెలుసుకున్నారు. వార్డు అభివృద్ధి పథకంలో మరిన్ని పనులు అదనంగా చేర్చాలని ఆదేశించారు.

రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు, స్మశాన వాటికలు, సామాజిక భవనాలు, పట్టణ ప్రాథమిక ఆసుపత్రులు, లైబ్రరీలు మొదలైనవి వార్డు అభివృద్ధి పథకంలో ముఖ్యంగా ఉండాలని ఆదేశించారు. రవీంద్ర నగర్ నుండి ఆరిలోవ ఆఖరు బస్ స్టాప్ వరకు 40 అడుగుల రోడ్డును అభివృద్ధి చేయుటకు అటవీశాఖ, పట్టణ ప్రణాళిక అధికారులతో చర్చించి రోడ్డు నిర్మించుటకు అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెండవ జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, పర్యవేక్షక ఇంజినీరు శ్యాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజినీరు మత్స్యరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు వంశీ, సహాయక ఇంజినీరు అప్పాజీ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు గీతంలో పోషకాహార పోటీలు



సాగర్‌నగర్ : జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మహిళా సాధికారిక విభాగం (ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్) ఆధ్వర్యంలో మంగళవారం పోషకాహరా లతో తయారు చేసే ఆహార పదార్థాల పోటీలను నిర్వహించారు. పోషక విలువలు సంవృద్ధిగా ఉండే చిరుధాన్యాలు, సహజ సిద్ధమైన ధాన్యాలతో రకరకాల వంటలను రూపొందించి మహిళలు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకు వివిధ దశలలో తీసుకోవాల్సిన పోషకాహారం పై గీతం ఆసుపత్రి పోషకాహార నిపుణురాలు పి.మానస లక్ష్మి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. బాల్యంలో తల్లిపాలు బిడ్డకు రక్షణ కవచంలా పని చేస్తాయని, ఎదిగే క్రమంలో మాంసం, ప్రొటీన్లు, తాజా కూరగాయలు, పళ్ళు ఆహారంగా తీసుకోవాలని అమె సూచించారు. పీచు పదార్థాలు ఆహారంలో అధికంగా ఉండేలా చూసుకోవాలని, చిరుధాన్యాలు శరీరానికి పటుత్వాన్ని ఇస్తాయని అమె తెలిపారు. ప్యాకింగ్‌తో వచ్చే ఆహారం, నిల్వచేసిన ఆహారం, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్‌ల జోలికి వెళ్ళవద్దని సూచించారు. పాలు తీసుకోవడం, నిరంతర వ్యాయామం ద్వారా నడి వయస్సులో తలెత్తే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవచ్చునన్నారు. గీతం మహిళా సాధికారిక విభాగం ఛైర్మన్ ప్రొఫెసర్ సి. సురేఖ మాట్లాడుతూ సమతుల ఆహారం, సహజ ఆహారం, చిరుధాన్యాలను వివిధ రూపాలలో తీసుకోవడం శరీరానికి మేలుచేస్తుందన్నారు. కార్యక్రమానికి మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ డాక్టర్ స్వాతి చిక్కాల సంధానకర్తగా వ్యవహరించారు. పోటీలకు న్యాయనిర్ణేతగా గీతం చెఫ్ రూపేష్ వ్యవహరించారు. పోషకాహార పోటీలలో విజేతలకు నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

## దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగాలి








ద్వారకానగర్ : విజయవాడ వేదికగా 10వ రాష్ట్రస్థాయి ఏపీ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్- 2021 పోటీల్లో విశాఖపట్నం నుండి ఎంపికైన ఎన్. భాగ్యశ్రీ సిల్వర్ మెడల్ ను సాధించింది. అలాగే ఎన్ శ్రవణ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించారు. నగరానికి చేరుకున్న క్రీడాకారులకు కళా హాస్పిటల్ అధినేత లు డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, డాక్టర్ పైడి కళావతి దంపతులు ఘనంగా సత్కరించారు.

మున్ముందు మరిన్ని పోటీలలో పాల్గొని దేశం గర్వించదగ్గ క్రీడాకా రులుగా వెలుగొందాలని ఆకాంక్షిం చారు.

## 4 వారాల తర్వాత కోవిషీల్డ్ రెండో డోస్‌కు ఛాన్సివ్వండి




కొచ్చి: కోవిడ్ నుంచి ముందస్తు రక్షణలో భాగంగా తొలి కరోనా టీకా తీసుకున్న కేవలం 4 వారాల తర్వాత రెండో డోస్ కోవిషీల్డ్ టీకా కోరే పౌరులకు ఆ అవకాశం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి కేరళ హైకోర్టు ఆదేశాలిచ్చింది. కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాల ప్రకారం దేశంలోని పౌరులు మొదటి డోస్ కరోనా టీకా తీసుకున్న కనీసం 12 వారాల (84 రోజుల) తర్వాతే రెండో డోస్ తీసుకోవాలి. ఆలోపు రెండో డోస్ ఇవ్వరు. అయితే, తొలి డోస్ తీసుకున్న కేవలం 4 వారాల తర్వాత రెండో డోస్ కోవిషీల్డ్ తీసుకోవాలనుకునే వారు కోవిన్ పోర్టల్ ద్వారా వ్యాక్సినేషన్‌ను షెడ్యూల్ చేసుకునేందుకు అనుమతించాలని ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు సూచించింది. తమ సంస్థలో పనిచేసే 5,000 మందికిపైగా ఉద్యోగులకు తొలి డోస్ కోవిషీల్డ్ టీకా ఇప్పించామని, ప్రభుత్వ నిబంధనల కారణంగా 84 రోజుల్లోపే రెండో డోస్ ఇవ్వడం కుదరడం లేదని, 4 వారాల టీకా గ్యాప్ తర్వాత రెండో డోస్‌కు అనుమతించాలని కైటెక్స్ గార్మెంట్స్ అనే సంస్థ కేరళ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును జస్టిస్ పీబీ సురేశ్ కుమార్ విచారించారు. 'విద్య, ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లే వారికి ముందస్తు టీకా అనుమతులు ఇస్తున్నారు. భారత్‌లోనే ఉంటూ ఇక్కడే ఉద్యోగం, విద్య కోసం ఇల్లు దాటే పౌరులు తమకూ ముందస్తు టీకా అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు. స్వదేశంలో ఉండే వారికీ ఈ వెసులుబాటు ఎందుకు ఇవ్వడం లేదు? అనే ప్రశ్నకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమాధానం రావట్లేదు' అని జడ్జి అన్నారు.

## గత రెండేళ్లలో రైతులకు రూ.83వేల కోట్ల సాయమందించాం



అమరావతి: వ్యవసాయ అనుబంధ రంగాలపై వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులతో కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి నరేంద్రసింగ్ తోమర్ నిర్వహించిన జాతీయ స్థాయి వర్చువల్ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరపున మంత్రి కన్నబాబు పాల్గొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో తీసుకున్న చర్యల గురించి కన్నబాబు ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ.. "వ్యవసాయ రంగానికి చేయూతనివ్వండి. కరోనా వేళ పెద్ద ఎత్తున ఉత్పత్తులను కొనుగోలు చేశాం. రైతు ముంగిట మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గడిచిన రెండేళ్లలో రైతులకు రూ.83వేల కోట్ల సాయమందించాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు సంక్షేమానికి గడిచిన రెండేళ్లలో అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు" అని తెలిపారు. "గ్రామ స్థాయిలో ఆర్‌బీకేలు ఏర్పాటు చేసాం. పెద్దఎత్తున మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. కరోనా కష్టకాలంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా కనీస మద్దతు ధరకు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశాం" అని కన్నబాబు తెలిపారు.

# గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలి

**- శాసన సభాపతి తమ్మినేని సీతారామ్ -**



శ్రీకాకుళం : దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని, అటువంటి పల్లెలు అభివృద్ధి పథంలో నడవాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ధ్యేయమని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ పేర్కొన్నారు. మంగళవారం ఆమదాలవలస మండలం బెలమాం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శాసన సభాపతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. తొలుత బెలమాం గ్రామంలో సుమారు రూ.22 లక్షల నిధులతో నిర్మించిన వై.ఎస్.ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. తదుపరి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.11లక్షల నిధులతో పూర్తిచేసిన పాఠశాలను సభాపతి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభాపతి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలనే ఉద్దేశంతో గ్రామ సచివాలయం, వై.ఎస్.ఆర్ రైతు భరోసా కేంద్రం, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్, వై.ఎస్.ఆర్ ఆరోగ్య కేంద్రం, మనబడి నాడు నేడు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న ఈ కార్యక్రమాల సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ చెప్పినట్లు మనం సంపాదించిన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని గ్రామాలకు అందించాలని అన్నారు. అపుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని, ఆ అభివృద్ధి ఈనాడు పల్లెల వైపు వెళ్లాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలను అభివృద్ధి పరచాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని, ఆ దిశగా ముందుకు వెళ్తున్నట్లు సభాపతి తెలిపారు. అవినీతి లేని పాలన అందిస్తానని ప్రమాణ స్వీకారం రోజే చెప్పారని, ఆయన సుదీర్ఘ పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చారని, వాటిని నెరవేర్చుకుంటూపోతున్నారని స్పష్టం చేశారు. విమర్శలకు తావులేకుండా పాలన అందిస్తున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర విభజన నాటికి రూ.1.18వేల కోట్ల అప్పులు ఉన్నాయని,వాటిని అదిగమిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న విషయాన్ని సభాపతి గుర్తుచేశారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు మనందరికి నేడు దర్శనమిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిషోర్, మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్ మూర్తి, జెడ్.పి.టి.సి అభ్యర్థి బెండి గోవిందరావు, పిఎసిఎస్ ఛైర్మన్ జానకిరామ్,గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com